بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

10 జులై 2025 క్రీ, శ. - 10 వఫా 1404 హి, శ.

14 ముహర్రం 1447 హి,ఖ.

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10

సంచిక : 28

వార్షిక చందా 600/-రూ॥

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

هُوَ الَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ لِتَسۡکُنُوۡا فِیۡهِ وَالنَّهَارَ مُبۡصِرًا ؕ اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت 68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**

**దురదృష్ట వంతుడు మరియు అంధుడు, వ్యతిరేకులు నా గురించి ఏమి మాట్లాడుకున్న నాకు పట్టింపు లేదు. ఇతర ప్రవక్తలు ఒంటిరిగా లేదా కలిసి కట్టుగా చేపట్టిన నెరవేర్చలేని కర్తవ్యమును మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నెరవేర్చినారు. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం.**

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ వ మహ్దియే మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

పవిత్ర, పావనమైన దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించి, విగ్రహారాధన నుండి విముక్తిని కల్పించినందుకు అల్లాహ్‌కు అసంఖ్యాకమైన కృతజ్ఞతలు. వాస్తవానికి చూసినచో ఈ స్థాయి కేవలం, కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వారి ఉపకారాలకు ప్రతిఫలముగా మాత్రమే లభించిందని చెప్పుకోవచ్చును. ఆ స్థాయి అనగా **ఇన్నల్లాహ వ మలాఇకతహు యుసల్లూన అలన్నబియ్యి యాఅయ్యుహల్లజీన ఆమనూ సల్లూ అలైహి వసల్లిము తస్‌లీమా (అహ్‌జాబ్:57)....**

వైభవోపేతుడైన అల్లాహ్ ఉపకారం చేయాలని నిశ్చయించుకున్నప్పుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను జన్మింపజేశాడు. వారికి ముహమ్మద్ అని నామకరణం చేశాడు. ఆ పేరుకు " ఎంతగానో ప్రశంశించబడు వ్యక్తి " అని అర్థం. ఈ పేరు తఫ్‌ఈల్ (అనే అరబి వ్యకరణం) నుండి వెలువడింది. ఇందుకు కారణమేమనగా, ఎవరు ఎంత స్థాయి మేరకు కృషి చేస్తారో వారు అంతే స్థాయికి తగినట్లుగా ప్రశంశించ బడుతారు. పూర్వకాలపు ప్రవక్తలు ఒక ప్రత్యేక జాతి సంస్కరణ కొరకు అవతరించేవారు. అందువలన సంస్కరించ వలసిన స్థాయి మేరకు సంస్కరించలేక పోవడం ఒక లోపం మిగిలింది.

ఇలా పరిశీలిస్తూ పోయినచో మరే ప్రవక్త కూడ ఇంతటి శుభప్రదమైన పేరుకు అర్హుడు కాదని తెలుస్తుంది. చివరికి మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వ కాలం వచ్చింది. అది ఒక ఎడారి ప్రాంతం. అందులోనే కరుణా ప్రపూర్ణుడైన దైవ ప్రవక్త పాదం మోపారు. ఆ సమయానికి (ఆ ప్రాంతం) అంధాకారంతో నిండిపోయింది. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రక్కకు పెట్టి, ఆ కాలం వరకు అవతరించిన ప్రవక్తలందరిని ఏకం చేసి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించిన బాధ్యతలను, సంస్కరణలను వారికి అప్పగించినా కూడ వారు వాటిని నెరవేర్చలేక పోయేవారు అనునది నా నమ్మకం. వారిలో మన ప్రియతమ ప్రవక్త (స)కు ఉన్నటు వంటి ఆ ధైర్యం, ఆ సామర్థ్యం లేకుండెను. ఒకవేళ ఎవరైన ఇది ప్రవక్తలను అవమానించడమే అని భావించినచో, అలా భావించువాడు మూర్ఖుడు, నన్ను నిందించువాడని అర్థం. ప్రవక్తలను గౌరవించడం, వారి మర్యాదలను కాపాడడం నా విశ్వాసపు భాగంగా భావిస్తాను. కాని ఇతర ప్రవక్తలందరిపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రాధాన్యత నివ్వడం కూడ నా విశ్వాసపు భాగమే. నా అణువణువు ఇట్టి విశ్వాసంతో నిండి యున్నది. దానిని వేరు చేయడం నా శక్తికి మించిన పని. దురదృష్ట వంతుడు మరియు అంధుడు, వ్యతిరేకులు నా గురించి ఏమి మాట్లాడుకున్న నాకు పట్టింపు లేదు. ఇతర ప్రవక్తలు ఒంటిరిగా లేదా కలిసి కట్టుగా చేపట్టిన నెరవేర్చలేని కర్తవ్యమును మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నెరవేర్చినారు. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం.

జాలిక ఫజులుల్లాహి యూతీహి మైంయషాహూ.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 56, ఎడిషన్ 2018 ఖాదియాన్)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక మహిళ పిల్లి కారణంగా శిక్షించబడింది. ఆ పిల్లిని ఆమే బంధించింది. అందువలన ఆ పిల్లి ఆకలితో చనిపోయింది. ఆమే ఆ పిల్లి కారణంగా నరకంలో పడిపోయింది. హుజూర్ (స) మరల ఇలా తెలిపారు. నీవు దానిని బంధించావు. దేవునికి సర్వం తెలుసు. నీవు దానికి తినిపించలేదు, త్రాపించలేదు, దానిని వదిలి పెట్టలేదు. వదిలినచో అది భూమిపై దొరికిన వాటిని తింటూ ఉండేది. (అని ఆమేను అడిగారు)

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రళయదినమున అల్లాహ్ తాలా ముగ్గురు వ్యక్తులతో మాట్లాడడు. వారి వైపు కనికరంతో చూడడు. వారిలో ఒకరు తన వ్యాపార సామాగ్రిని విక్రయించడం కోసం ఇప్పుడు మీరు ఇచ్చిన దానికంటే ఎక్కువ ధర వచ్చేదని అబద్ధపు ప్రమాణం చేసేవాడు. మరొకరు అసర్ నమాజ్ తరువాత ఇతర ముసల్మానుల సంపదను కాజేయుటకు అబద్ధపు ప్రమాణం చేయువాడు. మరొక వ్యక్తి తనకు అవసరం లేకున్నా నీటిని అడ్డుకట్టవేసి ఆపువాడు. అల్లాహ్ తాలా వారితో ఇలా అంటాడు. ఏ విధముగానైతే నీవు మిగిలిన, అది కూడ నీవు సృష్టించని నీటిని అడ్డుకున్నావో అదే విధముగా నేను కూడ ఈ రోజు నా అనుగ్రహం నీ వరకు చేరకుండా అడ్డుకుంటాను.

**(సహి బుఖారి, సంపుటి 4, కితాబుల్ మసాఖాతు ప్రచురణ 2008 ఖాదియాన్)**

**దేవుడు అన్నింటిని చూడగలిగినప్పుడు, అందరి విన్నపాలను ఆలకించినప్పుడు అతనికి ఇతర సహాయ శక్తుల అవసరం ఎందుకు ఉంటుంది?.... అతడు ఒక్కడే ప్రపంచం మొత్తంపై ఆధికృతను కల్గియున్నాడు. అతడు ఒక్కడే ప్రపంచాన్ని పాలిస్తున్నాడు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అల్ హజ్జ్ అధ్యాయపు 75వ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

ప్రజలు అల్లాహ్ తాలా యొక్క ఏకత్వంను తిరస్కరిస్తారు. నిజానికి వారు దేవుని విశిష్టతను ఎన్నడు కూడ పూర్తి స్థాయిలో అంచనా వేయలేదు. ఈ కారణం చేతనే వారు దారి త్రప్పుతారు. అందుకే ఒక్కసారి చూడండి!. అల్లాహ్ ఏకత్వంను విశ్వసించని వారు, లేదా ఇతర సాధకాలను మధ్యలోకి తీసుకవచ్చేవారి ప్రాథమిక సిద్ధాంతంను చూసినచో వారి మేథస్సు " ఈ ప్రపంచాన్ని వీక్షించునట్టి ఒక దైవం ఉన్నదని, అతడు ప్రజలందరి వినికిడిని ఆలకిస్తాడు " అని నమ్మడానికే సిద్ధముగా ఉండరు. పైగా వారు కొన్ని మాధ్యమాల అవసరం ఉంటుందని, వాటిలో దైవిక శక్తులు పంచబద్ధాయని, అవి వాటి వాటి స్థానంలో ఆయా శక్తులను ఉపయోగిస్తున్నాయని భావిస్తుంటారు. ఇంత పెద్ద మోసానికి గల ప్రధాన కారణమేమనగా, వారు దేవుని శక్తులను తమ ఆలోచనలకు అనుగుణముగా అంచనా వేస్తుంటారు. అంతేగాకా దేవుని శక్తులను మానవ శక్తుల వలే పోల్చుకుంటారు. మానవుడు ఒకవైపు దృష్టిని కేంద్రీకరించినచో మరోవైపు చూడలేడు. అందువలనే వారు కూడ దేవుని దృష్టి శక్తిని పరిమితమైనదిగా భావిస్తుంటారు. అదే విధముగా మానవుడు అన్ని మాటలను ఒకే సారి వినలేడు కదా అని గ్రహించినప్పుడు, దేవుడు కూడ బహుశా ఒకే సమయంలో అందరి విన్నపాలను ఆలకించలేడు అని భావించసాగారు. మొత్తానికి మానవుడు తన శక్తులకు అనుగుణముగా దేవుని శక్తులను అంచనా వేయడం ప్రారంభించినప్పుడు దేవునికి కూడ కొందరి సహాయం అవసరం ఉంటుదని అతడు భావించ సాగాడు. ఈ కారణం చేతనే కొంత మంది తత్వవేత్తలు దేవునికి సాధారణమైన పరిజ్ఞానం ఉంటుంది కాని ప్రత్యేకమైన పరిజ్ఞానం ఉండదని భావించసాగారు. అనగా మానవుడు రొట్టే తింటాడనే విషయం దేవునికి తెలుసు కాని, జైద్ అనే వ్యక్తి ఈ సమయంలో రొట్టే తింటున్నాడనే విషయం దేవునికి తెలియదు అని అనుకోసాగారు. అదే విధముగా మానవులకు పిల్లలు పుడతారని దేవునికి తెలుసు కాని, ఇప్పుడు జైద్ లేదా బకర్‌ల ఇంట్లో పిల్లలు జన్మించారనే విషయం తెలియదని నమ్మసాగారు. **(రాబోవు ...)**

### ఈ సంచికలో ...

**(1) 17 జనవరి 2025 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2) 24 జనవరి 2025 నాటి జుమా ప్రసంగం ...... పేజి 8లో.**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**"ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, నేను ఎవరికీ భయపడలేదు, కానీ నేను నిన్ను చూసినప్పుడు, నేను నా స్పృహ కోల్పోయాను మరియు నా హృదయం బలహీనపడింది. అప్పుడు నేను నెరవేర్చాలనుకున్న ఉద్దేశం గురించి ఆలోచించాను ఇంతకు ముందు కూడఅనేక మంది ప్రయత్నించి సాధించలేకపోయారు, మరియు మీరు రక్షించబడుతున్నారని మరియు మీరు నిస్సందేహంగా సత్యవంతులని నేను గ్రహించాను, అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మిమ్మల్ని రక్షిస్తున్నాడు.**

---

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమర్ బిన్ ఉమయ్య, సల్మా బిన్ అస్లంలను అబూ సుఫ్యాన్ బిన్ హరబ్ వైపు పంపించారు. ఆ క్రమంలో ఇలా ఉపదేశించారు: ఒకవేళ మీరు అతనిని ఏకాంతంలో, అజ్ఞాత సమయంలో చూసినచో పట్టుకోని హతమార్చండి.**

---

**ఉసైర్ బిన్ రిజామ్ వైపు పంపబడిన అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ మరియు అబూసుఫ్యాన్ వైపు పంపబడిన అమర్ బిన్ ఉమయ్య జమ్రీల యుద్ధ కోణంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్ర అంశాలు.**

---

**గౌ॥ షేక్ ముబారక్ అహ్మద్ సాహెబ్ (నాజిర్ దివాన్ సదర్ అంజుమన్ అహ్మదియ్య రబ్వా)**
**గౌ॥ ముహమ్మద్ మునీర్ ఇదల్బి సాహెబ్ ఆఫ్ సిరియా మరియు గౌ॥ అబ్దుల్ బారి తారీఖ్ సాహెబ్ (ఇంచార్జ్ కంప్యూటర్ సెక్షన్ వఖ్ఫే జదీద్)**
**ల విశిష్టతల ప్రస్తావన మరియు పరోక్ష జనాజ నమాజ్.**

---

**అల్లాహ్ దయవల్ల, వారు తన జీవిత అంకిత స్ఫూర్తిని అద్భుతమైన రీతిలో నెరవేర్చారు, నేను సదర్ అంజుమాన్ లో సేవ చేస్తున్నప్పుడు వారు నాతో కలిసి పనిచేసినప్పుడు నేను ఆ విషయాన్ని గమనించాను. వారు ప్రాపంచిక కార్యకలాపాల కంటే జమాఅత్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో గొప్ప ఉదాహరణ.**

---

**పాకిస్తాన్ కోసం ప్రార్థనలు చేయండని నేను మీకు గుర్తు చేస్తున్నాను. అక్కడ పరిస్థితులు ఇప్పుడు ఇంకా భయంకరముగా మారుతున్నాయి. పాలకులు మరియు ప్రభుత్వం తీవ్రవాద మతాధికారుల చేతుల్లో ఉన్నట్లు అనిపిస్తుంది.**

---

**పాలస్తీనాకు సంబంధించి, ఒక ఒప్పందం కుదిరిందని చర్చ జరుగుతోంది. అయితే, కొన్నిసార్లు అది ఖరారు అయిందని వారు అంటున్నారు మరియు మరికొన్నిసార్లు, అందుకు భిన్నంగా చెప్పబడుతుంది. అయినప్పటికీ ఒప్పందం తర్వాత కూడా, సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 జనవరి 2024, ( 17 సులహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈరోజు నేను చర్చించబోయే దండయాత్రలలో ఉసైర్ బిన్ రిజామ్ వైపు పంపబడిన 'అబ్దుల్లా బిన్ రవాహ్' దండయాత్ర కూడా ఉంది. హిజ్రి 6 సం॥ షవ్వాల్ నెలలో ఖైబర్‌లోని ఉసైర్ లేదా ఉసైర్ బిన్ రిజామ్ వైపు 'అబ్దుల్లా బిన్ రవాహ్' దండయాత్ర జరిగింది. వివరాల ప్రకారం చూసినచో, అబూ రాఫిఅ' సలాం బిన్ అబీ హుకైక్ చంపబడినప్పుడు, యూదులు ఉసైర్ బిన్ రిజామ్‌ను తమ నాయకుడిగా నియమించుకున్నారు. అతను యూదుల మధ్య నిలబడి వారిని ఉద్దేశించి, "అల్లాహ్ ప్రమాణం! ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యూదుల గుండా వెళ్ళినప్పుడు లేదా తన సహచరులలో ఎవరినైనా ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం పంపినప్పుడు వారు తమ లక్ష్యాన్ని సాధించారు. అయితే, నా సహచరులు ఎవరూ చేయనిది నేను చేస్తాను. " అని అన్నాడు. యూదులు, "మీరు ఏమి చేయాలనుకుంటున్నారు?" అని అడిగారు. ఉసైర్ బిన్ రిజామ్ ఇలా జవాబిచ్చాడు, "నేను ఘత్ఫాన్ తెగ వైపు వెళ్లి వారిని సమీకరిస్తాను. తరువాత మనం ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వైపు వెళ్లి అతని ఇంట్లోకి ప్రవేశించుదాము. ఎవరైనా తన శత్రువు ఇంట్లోకి చేరుకోనివారిపై దాడి చేసినచో , అతను ఎల్లప్పుడూ తన లక్ష్యంలో కొంతవరకు విజయం సాధిస్తాడు." దీనితో, యూదులు, "ఇది చాలా మంచి ఆలోచన" అని అన్నారు. అందువల్ల, అతను ఘత్ఫాన్ మరియు ఇతర తెగల వైపు వెళ్ళి, ప్రవక్త (స)తో పోరాడటానికి వారిని సమీకరించడం ప్రారంభించాడు. ఈ వార్త దైవ ప్రవక్త (స) కు చేరగానే, హుజూర్ (స) రహస్యంగా హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజిను, మరో ముగ్గురు వ్యక్తులను రమజాన్ నెలలో ఈ వార్త యొక్క సత్యాన్ని పరిశోధించడానికి పంపారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజీ. 111)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి దీనిని వివరంగా ఇలా రాశారు:"ఈ పరిస్థితుల గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు తెలియగానే, హుజూర్ (స) వెంటనే అబ్దుల్లా బిన్ రవాహ రజి అనే అన్సారీ సహచరుడిని మరియు మరో ముగ్గురు సహచరులను ఖైబర్‌కు పంపి, రహస్యంగా ప్రయాణించి, వ్యవహారాల స్థితి గురించి క్షుణ్ణముగా నిర్ధారించుకుని, త్వరగా తిరిగి రావాలని ఆదేశించారు. అందువల్ల, అబ్దుల్లా బిన్ రవాహ రజి మరియు అతని సహచరులు అన్ని పరిస్థితులు మరియు వివరాల గురించి రహస్యంగా వివరాలు సేకరించారు మరియు నివేదికలు సరైనవని నిర్ధారించుకున్న తర్వాత, వారు ఇంటికి తిరిగి వచ్చారు. వాస్తవానికి, అబ్దుల్లా బిన్ రవాహ రజి మరియు అతని సహచరులు చాలా అప్రమత్తంగా పనిచేశారు, వారు సమీపంలోని ఖైబర్ కోటలను చుట్టుముట్టారు మరియు ఉసైర్ బిన్ రిజామ్ సమావేశ స్థలాలకు దగ్గరగా చేరుకున్నారు మరియు ఉసైర్ మరియు అతని సహచరుల నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు వ్యతిరేకంగా వారి వివిధ ప్రణాళికలను వ్యక్తిగతంగా విన్నారు. ఆ రోజుల్లో, ఖారీజ బిన్ హుసైల్ అనే ముస్లిమేతరుడు యాదృచ్ఛికంగా ఖైబర్ నుండి మదీనాకు వచ్చాడు.అతడు కూడ అబ్దుల్లా బిన్ రవాహ రజి వాస్తవాలను తెలిపారు అని బలపరిచాడు. ఆపై ఇలా అన్నాడు. 'నేను ఉసైర్‌ను మదీనాపై దాడి చేయడానికి తన సైన్యాన్ని సమీకరిస్తుండగా చూశాను. "

"ఈ ధృవీకరణ తర్వాత, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముప్పై మంది సహచరులను అబ్దుల్లా బిన్ రవాహ రజి నాయకత్వంలో ఖైబర్‌కు పంపారు. ఈ బృందాన్ని పంపేటప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖచ్చితమైన మార్గదర్శకత్వం ను ఇచ్చినట్లు ఎక్కడా నిర్ధారించబడలేదు. అయినప్పటికీ, ఖైబర్‌లో

అబ్దుల్లా బిన్ రవాహ రజి మరియు ఉసైర్ బిన్ రిజామ్ మధ్య జరిగిన ప్రసంగం మరియు వాదోపవాదనల వలన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారి ఆకాంక్ష "ఉసైర్‌ను మదీనాకు పిలిపించి, అతనితో ఏదైన సంధి చేసుకోని ఈ అల్లరులను, అలజడులను ఆపాలనుకున్నారు. అంతేగాకా దేశంలో శాంతి మరియు భద్రతా స్థితిని నెలకొల్పడానికి ప్రయత్నించాలని భావించారని తెలుస్తుంది. అంతేగాకా ఇందుకోసం ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒకవేళ ఇకపై నుండి అతడు ఇస్లాంకు వ్యతిరేకంగా మరింత దుశ్చర్యలు చేయకుండా ఉండే షరతుపై ఉసైర్‌ను ఖైబర్ ప్రాంతానికి నాయకుడిగా నియమించా లనుకున్నారు.

"అబ్దుల్లా బిన్ రవాహ రజి వర్గం ఖైబర్ చేరుకున్నప్పుడు, మొదటగా, వారు తమ ప్రసంగం జరిగేంతవరకు ఉసైర్ బిన్ రిజామ్ నుండి శాంతి మరియు భద్రతకు హామీ తీసుకున్నారు. ఆ సమయంలో, ముప్పు ఎంతగా పెరిగిందంటే, చర్చల సమయంలోనే ఉసైర్ వర్గం నుండి బహుశా ద్రోహం ఏర్పడుతుందని ముస్లింలు విశ్వసించారు. అయితే ఉసైర్ తాను ద్రోహంగా వ్యవహరించను, మంచిది ఒప్పంధం చేసుకుందాం అని వాగ్దానం చేశాడు. ఆ తరువాత తన స్వంత గౌరవాన్ని కాపాడు కోవడానికి, అబ్దుల్లా బిన్ రవాహ రజి నుండి కూడా (అతను కూడా అతనికి ఎటువంటి హాని కలిగించనని) ఇలాంటి హామీని కోరాడు. అయితే, ఈ విషయంలో అబ్దుల్లా బిన్ రవాహ రజి మొదటి అడుగు వేయదం ద్వారా, అసలు ముప్పు ఎవరి వైపు నుండి పోంచి ఉన్నదో స్పష్టంగా తెలుస్తుంది. ఏదేమైనా, ఈ ఒప్పందం తర్వాత, అబ్దుల్లా బిన్ రవాహ రజి ఉసైర్‌తో తన చర్చను ప్రారంభించాడు.

మొత్తానికి ఈ చర్చ యొక్క ముఖ్యాంశం ఏమిటంటే, ప్రవక్త వారితో శాంతి మరియు భద్రతల ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని కోరుకున్నారు, తద్వారా పరస్పర యుద్ధం నిలిపివేయబడవచ్చు మరియు ఇందుకు ఉత్తమ మార్గం నీవే స్వయముగా మదీనాకు వచ్చి ప్రవక్తతో వ్యక్తిగతంగా మాట్లాడటం. ఒకవేళ ఈ రకమైన ఒప్పందం కుదిరితే, అల్లాహ్ యొక్క ప్రవక్త మీతో మంచిగా వ్యవహరిస్తారు. బహుశా నిన్ను ఖైబర్‌కు అధికారిక అధిపతిగా కూడా అంగీకరించ వచ్చును. పదవి కోసం ఆత్రుతగా ఎదురు చూసే లేదా బహుశా రహస్య ఉద్దేశాలు కలిగి ఉన్న ఉసైర్ ఈ ప్రతిపాదనతో సంతోషించాడు. నాకు ఈ ప్రతిపాదన నచ్చింది అని అతడు ప్రకటననైతే చేశాడు. అయితే, అదే సమయంలో, అతను యూదు మంత్రులను సమావేశపరిచి, ముస్లింలు ఈ క్రింది ప్రతిపాదనను సమర్పించారు, కావున మనం ఏమి చేద్దాం?. అని వారిని అడిగాడు. అందుకు ఇస్లాం పట్ల లోలోన రగులుతున్న శత్రుత్వం వలన అంతేగాకా , ఉసైర్‌ను ఇలాంటి ప్రతిపాధన నుండి దూరం చేయడం కోసం మరల వారు ఇలా అన్నారు, 'ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మిమ్మల్ని ఖైబర్‌కు నాయకుడిగా అంగీకరిస్తారని మేము నమ్మము.' కాని పరిస్థితి గురించి బాగా తెలిసిన ఉసైర్ మాత్రం తన సంకల్పంలో దృఢంగా ఉండిపోయాడు. ఆపై ఇలా అన్నాడు. 'మీకు తెలియదు' ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ యుద్ధంతో విసిగిపోయాడు, కావున ఏ విధముగానైన ఈ యుద్ధాల పరంపరను ఆపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు."

మొత్తానికి ఉసైర్ బిన్ రిజామ్ అబ్దుల్లా బిన్ రవాహ రజి బృందంతో మదీనాకు ప్రయాణించడానికి సిద్ధమయ్యాడు. అబ్దుల్లా బిన్ రవాహ రజి మాదిరిగానే, అతను కూడా ముప్పై మంది యూదులను తనతో పాటు తీసుకువచ్చాడు. ఈ రెండు వర్గాలు ఖైబర్ నుండి బయలుదేరి ఖైబర్‌కు 6 మైళ్ల దూరంలో ఉన్న ఖర్‌ఖర అనే ప్రదేశానికి చేరుకున్న తరువాత ఉసైర్ ఉద్దేశ్యం మారిపోయింది. బహుశా, అతను చెడు ఉద్దేశాలను కలిగి ఉండవచ్చును. కాని దాని వ్యక్తీకరణకు సమయం ఆసన్నమైంది. కాబట్టి, సంభాషణల పరంపరను కొనసాగిస్తూనే అతను చాలా తెలివిగా ముస్లిం పార్టీకి చెందిన అబ్దుల్లా బిన్ ఉనైస్ అన్సారీ రజి అనే గౌరవనీయ వ్యక్తి ఖడ్గాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించాడు. ఈ దుష్ట వ్యక్తి ఉద్దేశాలు భిన్నంగా ఉన్నాయని అబ్దుల్లా వెంటనే అర్థం చేసుకున్నాడు. అందువల్ల, అతను వెంటనే తన ఒంటెను మడమ పట్టుకుని ముందుకు తీసుకువచ్చి, ఆపై ఉసైర్ వైపు తిరిగి, 'ఓ దేవుని శత్రువు! నువ్వు మమ్మల్ని మోసం చేయాలనుకుంటున్నావా?' అని అడిగాడు. అబ్దుల్లా బిన్ ఉనైస్ రజి ఈ మాటలను రెండు సార్లు పునరావృతం చేశాడు, కానీ ఉసైర్ స్పందించలేదు, తనను తాను నిర్దోషిగా ప్రకటించుకోలేదు. పైగా, అతను యుద్ధానికి సిద్ధమయ్యాడు. ఒకవేళ ఇటువంటి పరిస్థితి తలెత్తితే, అందరూ ఒక్కసారిగా ముస్లింలపైకి దూసుకెళ్లాలని యూదులు ముందే నిర్ణయించుకున్న సంకేతం కావచ్చును. అందువల్ల, ఆ మార్గంలోనే, యూదులు మరియు ముస్లింల మధ్య పోరాటం జరిగింది. రెండు పార్టీలు సంఖ్యలో సమానంగా ఉన్నప్పటికీ మరియు యూదులు ఇప్పటికే మానసికంగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ముస్లింలు పూర్తిగా ఉద్దేశపూర్వకంగా లేనప్పటికీ, అల్లాహ్ ఎంతటి దయను చూపాడనగా, ఈ దాడిలో కొంతమంది ముస్లింలు గాయపడినా, ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. కాని దీనికి విరుద్ధంగా, ప్రతి ఒక్క యూదుడు తన ద్రోహానికి శిక్షను రుచి చూశాడు మరియు నాశనం చేయబడ్డాడు. "ఈ బృందం మదీనాకు తిరిగి వచ్చి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్తి సంఘటనలను గూర్చి వివరించబడినప్పుడు, ముస్లింలు సురక్షితంగా మరియు శాంతియుతంగా తిరిగి వచ్చినందుకు హుజూర్ (స) దేవునికి కృతజ్ఞతలు తెలిపారు మరియు ఇలా పలికారు: **ఖద్ నజాకుముల్లాహు మినల్ ఖౌమి జ్జాలిమీన్.** అనగా ఆ క్రూరమైన వర్గం నుండి మిమ్మల్ని రక్షించినందుకు మీరు దేవునికి ధన్యవాదాలు తెల్పండి. "ఈ సంఘటనకు సంబంధించి, కొంత మంది క్రైస్తవ చరిత్రకారులు అబ్దుల్లా బిన్ రవాహ రజి వర్గం ఉసైర్ మొదలైన వారిని అవకాశం దొరికినప్పుడల్లా వారిని చంపేయాలనే ఉద్దేశంతోనే ఖైబర్ నుండి బయటకు తీసుకువచ్చారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణ పాశ్చాత్య ప్రజలు మూర్ఖత్వానికి అసహ్యకరమైన నిదర్శన తప్ప మరొకటి కాదు. (ఇస్లాంపై ఆరోపణలు చేసేవారు తమకు నచ్చినది చెబుతారు.) పైన చెప్పినట్లుగా, ముస్లింలు ఈ ఉద్దేశ్యంతో అక్కడికి వెళ్ళారని చరిత్రలో ఎటువంటి ఆధారాలు లభించలేదు. వాస్తవానికి, మరొక ఆధారాన్ని ఒక వైపుకు ఉంచి, అబ్దుల్లా బిన్ ఉనైస్ రజి పలికిన మాటలు, 'ఓ దేవుని శత్రువా!, మమ్మల్ని మోసం చేయాలనుకుంటున్నావా?' మరియు పవిత్ర ప్రవక్త పలికిన మాటలు, 'క్రూరమైన వర్గం నుండి మిమ్మల్ని రక్షించినందుకు దేవునికి ధన్యవాదాలు' అనే మాటలను చూసినచో ముస్లింల ఉద్దేశ్యం పూర్తిగా స్వచ్ఛమైనదని మరియు శాంతియుతమైనదని నిరూపించడానికి సరిపోతాయి. ఏమి జరిగినా అది యూద ప్రజలు వారి అలవాటు ప్రకారం ముస్లింలకు ద్రోహం తలపెట్టాలని చూసిన దాని ఫలితంగానే జరిగింది. మొత్తానికి దేవుని దయవల్ల, వారి పన్నాగం వారికే తిరిగి కొట్టింది." **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పేజీలు. 739-741)** ఏది ఏమైనా, ఈ యుద్ధం ఇలా ముగిసింది.

ఇప్పుడు, అబూ సుఫ్యాన్ వైపు పంపబడిన అమర్ బిన్ ఉమయ్యా జమ్రీ రజి గారి సాహసయాత్ర గురించిన ప్రస్తావన. ఇబ్న్ హిషామ్, ఇబ్న్ కతీర్ మరియు తబరీ మొదలైన వారి ప్రకారం, ఈ యుద్ధం హిజ్రి 4వ సం॥ తరువాత చోటుచేసుకున్న రజిఇ సంఘటన తర్వాత జరిగినట్లు పేర్కొనబడింది. అయితే, ఇబ్న్ సాద్ ఇది హిజ్రి 6వ సం॥లో జరిగినట్లు నమోదు చేశాడు మరియు జర్కాని కూడ ఇబ్న్ సాద్ అభిప్రాయానికి ప్రాధాన్యత నిచ్చాడు మరియు ఇది హిజ్రి 6వ సం॥లో జరిగినట్లు పొందుపర్చాడు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 885, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(సీరుతున్నబవియ్య లి ఇబ్నే కసీర్ సంపుటి 3, పేజి 135, ప్రచురణ దారుల్ మాఅరుఫ బేహ్‌రూత్) (తారీఖే తిబ్రి సంపుటి 2, పేజి 79, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పేజి 71,72, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(జర్కాని సంపుటి 3, పేజి 166-169 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడా ఈ యుద్ధం హిజ్రి 6 వ సం॥లో జరిగిందని సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) లో పొందుపర్చారు. మరియు దాని వివరాలకు సంబంధించి, ఆయన ఇలా వ్రాశారు: "ఈ యుద్ధ తేదీకి సంబంధించి చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇబ్నీ హిషామ్ మరియు తబారీ దీనిని హజ్రి 4వ సం॥లో జరిగినట్లుగా నమోదు చేశారు, కానీ ఇబ్నీ సాద్ దీనిని హిజ్రి 6 వ సం॥లో జరిగినట్లు రాశారు. అల్లామా ఖస్తలానీ మరియు జుర్కానీ ఇబ్నీ సాద్ కథనానికి ప్రాధాన్యత ఇచ్చారు, కాబట్టి, నేను కూడ ఈ యుద్ధం హిజ్రి 6వ సం॥లో జరిగినట్లు ప్రస్తావించాను. వాస్తవం అల్లాహ్‌కు బాగా తెలుసు. ఇబ్నీ సాద్ పేర్కొన్న కథనం యొక్క వివరాలను బేహూకి కూడా సమర్థించాడు, కానీ ఈ కథనంలో ఈ యుద్ధం జరిగిన సమయం ఖచ్చితముగా పేర్కొనబడలేదు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్(స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పేజి 743)**

ఈ దండయాత్ర వివరాలు ఏమిటంటే, అబూ సుఫ్యాన్ కొంతమంది ఖురైష్ వ్యక్తులను ఇలా అడిగాడు, "ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వీధులలో వెళుతుండగా అకస్మాత్తుగా ఆయనను చంపగల వ్యక్తి మీలో ఎవరూ లేరా?" తత్ఫలితంగా, ఆటవిక తెగకు చెందిన ఒక వ్యక్తి అబూ సుఫ్యాన్ ఇంటికి వచ్చి, "మీరు నన్ను అత్యంత దృఢ హృదయుడిగా చూసెదరు. నా పట్టు ఇతరుల కంటే తీవ్రంగా ఉంటుంది మరియు నేను వేగంగా పరిగెత్తగలను. మీరు నాకు సహాయం చేస్తే, నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వైపు వెళ్ళడానికి మరియు హఠాత్తుగా చంపడానికి సిద్ధంగా ఉన్నాను. నా దగ్గర ఒక చురకత్తి ఉంది, అది అడవి రాబందు యొక్క దాచిన రెక్కల వలె ఉంటుంది. నేను దానితో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)పై దాడి చేసి, ఆపై నేను ఏదైన బాటసారుల బృందంలో చేరిపోతాను. ఆ తరువాత నేను వేగంగా పరిగెత్తి నా తెగలో కలిపోసాను. ముస్లింలు నన్ను పట్టుకోలేరు, ఎందుకంటే నాకు ఆ వీధులు బాగా తెలుసు." అబూ సుఫ్యాన్, "మేము వెతుకుతున్న వ్యక్తి నువ్వే" అని అన్నాడు. అప్పుడు, అబూ సుఫ్యాన్ అతనికి ఒంటె మరియు కొన్ని ఆహార పదార్థాలను ఇచ్చి వీడ్కోలు పలికి, "ఈ పనిని ఎవరికీ వెల్లడించవద్దు" అని గుర్తు చేశాడు. అతను రాత్రి బయలుదేరి ఐదు రోజులు తన ఒంటెపై ప్రయాణం కొనసాగించాడు. ఆరవ రోజు ఉదయం, అతను హర్రా చేరుకున్నాడు. హర్రా అంటే నల్లటి రాతి నేల, మరియు మదీనా రెండు హర్రాహ్‌ల మధ్య ఉంది, ఒకటి తూర్పున మరియు మరొకటి పశ్చిమాన. ఏదేమైనా, అతను మదీనా చేరుకున్న తరువాత ప్రజలతో సంభాషణలు కొనసాగించాడు. దైవ ప్రవక్త (స) గురించి తెలుసుకోవడం ప్రారంభించాడు. మొత్తానికి ప్రజలు కూడ

అతడికి హుజూర్ (స)ను గూరించి తెలియజేశారు. అందువలన అతను తన ఒంటెను కట్టివేసి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు బయలు దేరాడు. ఆ సమయంలో హుజూర్ (స) బాను అబ్ద్ అష్'అల్ మసీదులో ఉన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని చూసినప్పుడు, "ఈ వ్యక్తి ఖచ్చితంగా మనల్ని మోసం చేయాలనుకుంటున్నాడు." ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని అతని స్థితిని చూసి గ్రహించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి మరియు అతని లక్ష్యాలకు మధ్య అడ్డుగా నిలిచాడు. " అని అన్నారు.

మొత్తానికి అతను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయడానికి ముందుకు వెళ్ళుచుండగా, ఉసైద్ బిన్ హుజైర్ అతనిని అతని వస్త్రం లోపలి భాగం నుండి పట్టుకొని లాగాడు. ఫలితముగా అతని చేతిలోని చురకత్తి అకస్మాత్తుగా పడిపోయింది. తరువాత అతను, "నా మరణం! నా మరణం! (అంటే, 'నన్ను విడిచిపెట్టు' )అని అతను పట్టుబడినప్పుడు అరిచాడు. హజ్రత్ ఉసైద్ అతని మెడ పట్టుకుని, ఆపై అతన్ని వదిలేశాడు. దైవ ప్రవక్త (స) అతనితో, "నువ్వు ఎవరో నాకు నిజంగా చెప్పు" అని అన్నారు. అందుకు అతడు "నేను అభయాన్ని కోరుకుంటున్నాను" అని స్పందించాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయంగా అభయాన్ని ఇచ్చారు. తరువాత అతను తన ఉద్దేశం గురించి మరియు అబూ సుఫ్యాన్ అతని కోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్ల గురించి హుజూర్ (స)కు తెలియజేశాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని వెళ్ళనిచ్చారు మరియు ఈ కరుణ కారణంగానే అతను ముస్లిం అయ్యాడు. అతను ఇలా అన్నాడు, "ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, నేను ఎవరికీ భయపడలేదు, కానీ నేను నిన్ను చూసినప్పుడు, నేను నా స్పృహ కోల్పోయాను మరియు నా హృదయం బలహీనపడింది. అప్పుడు నేను నెరవేర్చాలనుకున్న ఉద్దేశం గురించి ఆలోచించాను ఇంతకు ముందు కూడఅనేక మంది ప్రయత్నించి సాధించలేకపోయారు, మరియు మీరు రక్షించబడుతున్నారని మరియు మీరు నిస్సందేహంగా సత్యవంతులని నేను గ్రహించాను, అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మిమ్మల్ని రక్షిస్తున్నాడు. అబూ సుఫ్యాన్ సైన్యం సాతాను సైన్యం." అని అన్నాడు. అందుకు దైవ ప్రవక్త (స) నవ్వారు. కొన్ని రోజులు అక్కడే ఉన్న తర్వాత, ఆ వ్యక్తి దైవ ప్రవక్త (స) అనుమతి తీసుకొని వెళ్లిపోయాడు. ఇంతకు మించి చరిత్రలో ఈ వ్యక్తి గురించి మరెక్కడా ప్రస్తావించబడలేదు. **(సుబులుల్ -హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 123) ( ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ కరాచీ, పేజీలు. 101-102)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమర్ బిన్ ఉమయ్య మరియు సలమా బిన్ అస్లంలను అబూ సుఫ్యాన్ బిన్ జరబ్ వైపు పంపుతూ ఇలా ఆదేశించారు. " ఒకవేళ మీరిద్దరూ అతనిని ఒంటరిగా చూసినచో మీరు అతనిని హతమార్చండి."

మరో మాటలో చెప్పాలంటే, అతడు ఇలాంటి కుట్రలు పన్నుతున్నచో అందుకు తగిన పరిష్కారం కూడ ఉన్నది. అదేమిటనగా అతనిని హంతమొందించడం. ఫలితముగా ఈ వివాదమే ముగిసిపోతుంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమర్ బిన్ ఉమయ్యకు తోడుగా జబ్బార్ బిన్ సఖర్ అన్సారీని పంపినట్లుగా వ్రాసాడు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 885, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (అత్తభ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పేజి 72, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

అప్పుడు వారిద్దరూ మదీనా నుండి బయలుదేరి మక్కాకు దగ్గరగా చేరుకున్నారు. వారు తమ ఒంటెలను మక్కా నుండి దాదాపు 8 మైళ్ల దూరంలో ఉన్న యజాజ్ లోయలలో ఒకదానిలో దాచారు. తరువాత, రాత్రి సమయంలో, వారు మక్కాలోకి ప్రవేశించారు. హజ్రత్ జబ్బర్ లేదా సలామా అమర్ తో ఇలా అన్నాడు. "మనం అల్లాహ్ గృహం చుట్టూ ప్రదక్షిణలు చేసి రెండు రకాతుల నమాజ్ చేసినచో బాగుండును కదా!." అందుకు అమర్ ఇలా జవాబిచ్చాడు, "ప్రజలు రాత్రి భోజనం చేసిన తర్వాత, వారు తమ ప్రాంగణంలో కూర్చుంటారు. వారు నన్ను చూస్తే, నన్ను ఖచ్చితంగా గుర్తిస్తారు. నేను మక్కాలో నలుపు-తెలుపు గుర్రం కంటే (అంటే, చాలా మందికి నేను తెలుసు, మరియు వారు నన్ను గుర్తిస్తారు) బాగా ప్రసిద్ధి చెందాను." అమర్ సహచరుడు ఇలా అన్నాడు, " అలా ఏమి లేదు. ఇన్షా అల్లాహ్ మనం వెళ్దాము." అందుకు అమర్ ఇలా అంటాడు, "నేను చెప్పిన మాటను అతను వినడం లేదు, కాబట్టి మేము అల్లాహ్ గృహం చుట్టూ ప్రదక్షిణలు చేసి, నమాజ్ చదివి వెళ్లిపోయాము." తరువాత అతను ఇలా తెలిపాడు. "మేము అబూ సుఫ్యాన్ (అంటే, వారి లక్ష్యం యొక్క అసలు ఉద్దేశ్యం) వైపు దృష్టి సారించాము. అతను ఇలా కొనసాగిస్తున్నాడు, "అల్లాహ్ ప్రమాణం!, మేము మక్కాలో నడుస్తున్నప్పుడు అకస్మాత్తుగా, మక్కా ప్రజలలో ఒకరు నన్ను చూసి నన్ను గుర్తించారు." ఇబ్న్ సాద్ అతనిని గుర్తించింది ముఆవియా బిన్ అబీ సుఫ్యాన్ అని పేర్కొన్నాడు. అప్పుడు ముఆవియా ఇలా అన్నాడు, "దేవుని ప్రమాణం!, అమర్ బిన్ ఉమయ్య రజి చెడు ఉద్దేశాలతో వచ్చాడు." అతను ఖురైషులకు సమాచారం అందించాడు మరియు వారు అమర్‌ను చూసి భయపడ్డారు. ఖురైషులకు విషయం తెలియగానే, వారు భయంతో పట్టుకోవడానికి వెంబడించారు. అమర్ ఇలా తెలిపాడు. "నేను నా సహచరుడిని వేగంగా పరిగెత్తమని చెప్పాను. మేము పర్వతం ఎక్కే వరకు పరిగెత్తాము. మేము పర్వతం ఎక్కే వరకు వారు మమ్మల్ని వెతుకుతూ బయలుదేరారు. చివరికి వారు మమ్మల్ని పట్టుకోలేకపోయారు, కాబట్టి మేము తిరిగి వచ్చి పర్వతంలోని ఒక గుహలోకి ప్రవేశించాము. మేము రాళ్లను తీసుకొని మా చుట్టూ ఒక క్రమంలో ఉంచి, రాత్రి అక్కడే గడిపాము. ఉదయం, ఖురైషుల నుండి ఒక వ్యక్తి మా వద్దకు వచ్చాడు." ఖురైష్ నుండి ఎవరో ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు వారు చూశారు. ఇబ్న్ సాద్ ప్రకారం, అతను ఉబైదుల్లా బిన్ మాలిక్ బిన్ ఉబైదుల్లా తైమి. అయితే, ఇబ్న్ ఇషాక్ ప్రకారం, అతను ఉస్మాన్ బిన్ మాలిక్ లేదా అబ్దుల్లా. మొత్తానికి వారు ఇలా తెలిపారు. ఆ వ్యక్తి తన గుర్రాన్ని కాలినడకన నడిపిస్తూ మేము ఉన్న గుహ దగ్గరకు వచ్చాడు. అతను మమ్మల్ని చూస్తే, అతను కేకలు వేస్తాడు మరియు మేము పట్టుబడి చంపబడతామని నేను చెప్పాను (అంటే, అతను అవిశ్వాసులను పిలుస్తాడు). నా దగ్గర ఒక చురకత్తి ఉంది, దానిని నేను అబూ సుఫ్యాన్ కోసం దాచిపెట్టాను, కాబట్టి నేను బయటకు వచ్చి అతని ఛాతీపై దాడిచేశాను. అతని కేకలను మక్కా ప్రజలు అతని విన్నారు, కాబట్టి నేను గుహకు తిరిగి వచ్చాను. అతను చివరి శ్వాస తీసుకుంటుండగా ప్రజలు అతని వద్దకు వేగంగా వచ్చారు. అతనిపై ఎవరు దాడి చేశారని వారు అడిగారు మరియు అతను చనిపోయే ముందు అది అమర్ బిన్ ఉమయ్య రజి అని చెప్పాడు. మేము ఎక్కడ ఉన్నామో వారికి చెప్పకుండానే అతను మరణించాడు."

మరొక కథనంలో, ఇలా గలదు. ప్రజలు అతని వద్దకు చేరుకున్నప్పుడు, మక్కా ప్రజలకు వారు ఎక్కడ ఉన్నారో చెప్పడానికి అతని వద్ద బలం లేదని ప్రస్తావించబడింది. అమర్ బిన్ ఉమయ్య రజి ఇలా తెలిపాడు. "నేను నా సహచరుడికి, 'మిమ్మల్ని మీరు రక్షించుకుని పారిపోండి. మీ ఒంటె వద్దకు వెళ్లి, దానిపై కూర్చుని వెళ్ళిపోండి' అని చెప్పాను. కాబట్టి అతను వెళ్ళిపోయాడు." అమర్ బిన్ ఉమయ్య రజి ఇలా అంటున్నాడు, "నేను బయలుదేరి దజ్నాన్ చేరుకున్నాను." దజ్నాన్ అనేది మక్కా నుండి 12 మైళ్ల దూరంలో ఉన్న ఒక పర్వతం. తరువాత అతను ఇలా తెలిపాడు, "నేను ఒక గుహలో ఆశ్రయం పొంది దానిలోకి ప్రవేశించాను. తరువాత నేను అక్కడి నుండి బయలుదేరి, నేను అర్జ్ (మక్కా మరియు మదీనా మధ్య ఉన్న లోయ) వరకు వెళ్ళాను, అక్కడ సాధారణంగా ప్రయాణికులు ఆగుతారు. తరువాత నేను నా ఒంటెను ఎక్కి నఖీ' చేరుకునే వరకు ప్రయాణించాను. (నఖీ' అనేది మదీనా నుండి రెండు రాత్రుల ప్రయాణం దూరంలో ఉన్న ప్రదేశం. ఈ దూరం సిరత్ ఇబ్న్ హిషామ్‌లో నమోదు చేయబడింది.) ఖురైష్‌లు గూఢచారులుగా పంపిన ఇద్దరు ఖురైష్ విగ్రహారాధకులు, పరిస్థితి మరియు పరిణామాలను పరిశీలించడానికి మరియు అంచనా వేయడానికి మదీనా వైపు ప్రయాణిస్తున్నారు. నేను వారిద్దరితో, "మీకు మీరుగా బంధీలుగా నా వద్ద లొంగిపోండి" అని చెప్పాను. కానీ, వారిద్దరూ నిరాకరించారు. నేను వారిలో ఒకరిని బాణంతో చంపాను, మరొకరు లొంగిపోయారు. నేను అతన్ని బంధించి మదీనాకు తీసుకువచ్చాను. అతను కూడ స్వయంగా లొంగిపోలేదు. పరస్పరం విల్లులతో బాణాలు వేసుకున్నారు. అలా దాడి చేసుకున్నారు. అప్పుడు లొంగిపోయాడు. మొత్తానికి అమర్ బిన్ ఉమయ్య రజి పరిస్థితి మరియు పరిణామాల గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వుతూ అమర్ బిన్ ఉమయ్య రజికు మంచి జరగాలని ప్రార్థించారు.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్.6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీలు. 123-135) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జావర్ అకాడమీ కరాచీ, పేజీలు. 56, 198, 319) (జుర్కానీ, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరుట్, పేజీలు. 228) (సీరతు నబవియా, ఇబ్న్ హిషామ్, పాద గమనిక, దారుల్ కుతుబుల్ ఇల్మియా , బీరుట్, పేజీలు. 886)**

ఈ యుద్ధం గురించి వివిధ కథనాలు ఉన్నాయి. ఇబ్న్ హిషామ్, ఇబ్న్ కథిర్, తబారి మొదలైన వారు ఈ యుద్ధం హిజ్రి 4 సం॥ లో జరిగిందని మరియు హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది రజి మృతదేహాన్ని చెక్క స్తంభం నుండి దించే క్రమంలో జరిగిందని పేర్కొన్నారు. రజిఇ సంఘటన సమయంలో హజ్రత్ ఖుబైబ్ రజి జైలు పాలయ్యాడు మరియు మక్కాలో విక్రయించబడ్డాడు మరియు తరువాత ఖురైష్‌లు వారిని చెక్క స్తంభానికి ఉరితీసి, హతమార్చారు. అయితే, ఇబ్న్ సాద్ అమర్ బిన్ ఉమయ్య రజి మృతదేహాన్ని చెక్క స్తంభం నుండి తీయడానికి వెళ్ళినట్లుగా పేర్కొనలేదు. అమర్ బిన్ ఉమయ్య రజిను గురించి ఇబ్న్ సాద్ కథనం మరింత ఖచ్చితమైనదిగా అనిపిస్తుంది ఎందుకంటే చరిత్ర పుస్తకాలలో, అతని మృతదేహాన్ని దించడానికి వేరే బృందాన్ని పంపినట్లు ప్రస్తావన ఉంది. జర్కానీ కూడా ఇదే వైఖరిని స్వీకరించారు. వారు అమర్ బిన్ ఉమయ్య రజి యుద్ధ వృత్తాంతం చివరలో, హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది రజి మృతదేహాన్ని దించమని ప్రవక్త (స) హజ్రత్ జుబైర్ మరియు హజ్రత్ మిక్దాద్‌లను పంపారని ఆయన రాశారు. **(జర్కానీ, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 169)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడా సిరత్ ఖాతమున్నబియ్యీన్‌లో దీనికి సంబంధించి రాశారు మరియు ఈ విషయంలో హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది రజి మృతదేహాన్ని చెక్క స్తంభం నుండి దించిన వృత్తాంతాన్ని వారు ప్రస్తావించలేదు.

వారు రాసిన వివరాలు ఇలా ఉన్నాయి: “అహ్‌జాబ్ యుద్ధంలో వారి అవమానకరమైన వైఫల్యాన్ని గుర్తుచేసుకోవడం వల్ల మక్కాలోని ఖురైష్‌లు రెచ్చిపోయారు. సహజంగానే, ఈ హృదయపూర్వక కోపం ఎక్కువగా మక్కా అధిపతి అయిన అబూ సుఫ్యాన్‌కు వచ్చింది, అతను అహ్‌జాబ్ దండయాత్ర సమయంలో ముఖ్యంగా అవమానానికి గురయ్యాడు. కొంతకాలం పాటు, అబూ సుఫ్యాన్ ఈ ఆగ్రహాగ్నిలో మండుతూనే ఉన్నాడు, కానీ చివరికి, విషయం భరించలేనిదిగా మారింది మరియు ఈ అగ్ని యొక్క దాగి ఉన్న జ్వాలలు చెలరేగడం ప్రారంభించాయి. సహజంగానే, వారి తీవ్ర శత్రుత్వం, వారి నిజమైన శత్రుత్వం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఉంది. ఈ కారణంగా, అబూ సుఫ్యాన్ ఇప్పుడు బాహ్య వ్యూహాలు మరియు పథకాల ద్వారా ఎటువంటి ఫలితాలు రాకపోవడంతో, ఏదైనా రహస్య పథకం ద్వారా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎందుకు అంతం చేయకూడదని అనుకున్నాడు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ అధికారిక భద్రత లేదని అతనికి తెలుసు. దీనికి విరుద్ధంగా, కొన్నిసార్లు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వస్తున్నప్పుడు, వెళ్తునప్పుడు నగరంలోని వీధులు మరియు సందుల్లో పూర్తిగా రక్షణ లేకుండా నడిచేవారు. హుజూర్ (స) నమాజ్ కోసం రోజుకు కనీసం ఐదుసార్లు మసీదుకు స్వేచ్ఛగా వచ్చేవారు. అలా అందుబాటులో ఉండేవారు. అలా ప్రయాణిస్తున్నప్పుడు. ఒక హంతకుడికి ఇంతకంటే మంచి అవకాశం ఇంకేముంటుంది? ఈ ఆలోచన రాగానే, అబూ సుఫ్యాన్ దైవ ప్రవక్త (స)ను హత్య చేయాలనే తన ప్రణాళికను రహస్యంగా ఏకీకృతం చేయడం ప్రారంభించాడు.

“ఒక రోజు, తన ప్రణాళికను అమలు చేయాలని అతను పూర్తిగా నిశ్చయించుకున్నప్పుడు, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఖురైష్‌లో ఇందుకు ఆసక్తి కల్గి ఉన్న కొంతమంది యువకులను ఉద్దేశించి, ‘మీలో ఎవరైనా రహస్యంగా మదీనాకు వెళ్లి ముహమ్మద్ (స)ను చంపే ధైర్యవంతుడు ఉన్నారా?, ముహమ్మద్ (స) మదీనా వీధుల్లో మరియు సందుల్లో స్వేచ్ఛగా తిరుగుతాడని మీకు తెలుసా?’ అని అడిగాడు. ఈ యువకులు ఈ వార్త విని త్వరగా పారిపోయారు (అంటే, వారికి ఆ ఆలోచన నచ్చింది). చాలా రోజులు గడవకముందే, ఒక ఆటవిక తెగకు చెందిన యువకుడు అబూ సుఫ్యాన్ వద్దకు వచ్చి ఇలా చెప్పడం ప్రారంభించాడు: ‘“నేను మీ ప్రతిపాదన విన్నాను మరియు నేను దీన్ని చేయడానికి సిద్ధంగా ఉన్నాను (ముందుగా చెప్పినట్లుగా మరియు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడా ఈ కథనాన్ని ప్రస్తావించినట్లు). నేను గుండె ధైర్యం మరియు పరిణతి చెందిన వ్యక్తిని, నా పట్టు తీవ్రంగా ఉంటుంది మరియు నా దెబ్బ అకస్మాత్తుగా వస్తుంది. మీరు నన్ను ఈ పనికి నియమించి నాకు సహాయం చేస్తే, నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను చంపడానికి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాను. నా దగ్గర ఒక చురకత్తి ఉంది, అది అడవి రాబందు రెక్కల వలె దాచినట్లుగా ఉంటుంది. నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై దాడి చేసి, ఆపై ఒక వ్యాపార బృందంలో చేరడానికి పరిగెత్తుతాను. ముస్లింలు నన్ను పట్టుకోలేరు. (ఇదే సంఘటన గురించి ప్రస్తావించబడింది.) ఇంకా, నాకు మదీనా వీధుల గురించి కూడా చాలా అవగాహన గలదు. ” “అబూ సుఫ్యాన్, ‘చాలు, చాలు. నేను వెతుకుతున్న వ్యక్తి నువ్వే’ అని అన్నాడు. అప్పుడు, అబూ సుఫ్యాన్ అతనికి ఒక వేగవంతమైన ఒంటెను ఇచ్చి, కొన్ని సదుపాయాలతో వీడ్కోలు పలికాడు, ఈ రహస్యాన్ని ఎవరికీ వెల్లడించవద్దని గట్టిగా గుర్తు చేశాడు.

మక్కా నుండి బయలుదేరిన తర్వాత, ఆ వ్యక్తి మదీనా వైపు కదిలాడు, పగలు దాక్కుని, రాత్రిపూట ప్రయాణిస్తూ. ఆరవ రాత్రి మదీనా చేరుకున్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ ఉన్నారో తెలుసుకుని, నేరుగా బనీ అబ్దుల్-అష్హాల్ మసీదుకు వెళ్ళాడు, అక్కడ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నారు. ఆ రోజుల్లో, కొత్త వ్యక్తులు నిరంతరం మదీనాను సందర్శించేవారు, కాబట్టి ఏ ముస్లింకు అతనిపై అనుమానం రాలేదు. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన వద్దకు వస్తున్న వ్యక్తిని గమనించిన వెంటనే, ‘ఈ వ్యక్తి చెడు ఉద్దేశ్యంతో వచ్చాడు’ అని అన్నారు. ఈ మాటలు విన్న తర్వాత, అతను మునుపటి కంటే వేగంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైపు కదలడం ప్రారంభించాడు. అయితే, అన్సార్లలో ఒకరైన ఉసైద్ బిన్ హుజైర్ రజి వెంటనే ముందుకు వచ్చి అతనిని పట్టుకున్నాడు మరియు ఈ గొడవలో, వారి చేయి ఆ వ్యక్తి దాచిన కత్తిపై పడింది, అప్పుడు ఆ వ్యక్తి భయంతో అరిచాడు, ‘నా మరణం!’ నా మరణం!’ (ఇక్కడ మరిన్ని వివరాలు ప్రస్తావించబడ్డాయి, వారు రజి అతని వస్త్రాన్ని లాగడమే కాకుండా అతనిని పట్టుకోవడానికి ప్రయత్నించాడు, దాని ఫలితంగా అతని కత్తి పడిపోయింది మరియు తరువాత అతను రక్షించమని అరిచాడు.) అతను అణచివేయబడినప్పుడు, దైవ ప్రవక్త (స) అతనిని, ‘నిజం చెప్పు, నువ్వు ఎవరు మరియు ఏ ఉద్దేశ్యంతో వచ్చావు?’ అని అడిగారు. అతను, ‘నా ప్రాణం కాపాడబడితే, నేను నీకు చెబుతాను’ అని అన్నాడు. (మరియు ముందు చెప్పినట్లుగా, అతను మొత్తం కథను వివరించాడు.) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ‘అవును, మొత్తం కథను నిజాయితీగా వివరించండి, మీరు క్షమించబడతారు’ అని అన్నారు. దీని తరువాత, అతను మొత్తం కథను మొదటి నుండి చివరి వరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చెప్పాడు. అబూ సుఫ్యాన్ తనకు వాగ్దానం చేసిన ప్రతిఫలం గురించి కూడా అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చెప్పాడు. ఆ తరువాత, ఈ వ్యక్తి కొన్ని రోజులు మదీనాలో ఉండి, తన స్వంత ఇష్టానుసారంతో ముస్లిం అయ్యాడు, తద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలోకి ప్రవేశించాడు.

“అబూ సుఫ్యాన్ చేసిన ఈ రక్తపాత కుట్ర మక్కా ప్రజల కుట్రలు మరియు ఉద్దేశాల గురించి తెలుసుకోవడం మునుపటి కంటే మరింత కష్టతరం చేసింది. అందువల్ల, ప్రవక్త (స) తన ఇద్దరు సహచరులు, అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి మరియు సల్మా బిన్ అస్లాంలను మక్కాకు పంపారు. అబూ సుఫ్యాన్ హత్యాయత్నం మరియు అతని గత రక్తపిపాసి పథకాలను పరిగణనలోకి తీసుకుని, అవకాశం వస్తే ఇస్లాం యొక్క ఈ యుద్ధ శత్రువును అంతం చేయడానికి ప్రవక్త తన సహచరులకు అనుమతి ఇచ్చారు. అయితే, ఉమయ్యా మరియు అతని సహచరుడు మక్కా చేరుకున్నప్పుడు, ఖురైషులు అప్రమత్తమయ్యారు, ఆ తర్వాత ఈ ఇద్దరు సహచరులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి మదీనాకు తిరిగి వెళ్లారు. వారు తిరిగి వెళ్ళేటప్పుడు, ఖురైషు నాయకులు ముస్లింల కదలికలపై నిఘాను నిర్ధారించడానికి మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి సమాచారాన్ని సేకరించడానికి పంపిన ఇద్దరు ఖురైషు గూఢచారులు వారికి ఎదురు పడ్డారు. ఈ పథకం ఖురైషుల ఇతర రక్తపిపాసి కుట్రకు కూడా కారణమైతే ఆశ్చర్యం లేదు. అయితే, దేవుని దయ వల్ల ఉమయ్యా మరియు సల్మా గార్లు “వారి గూఢచర్యం గురించి, తెలుసుకున్నారు. అందువలన వారు దాడి చేసి వారిని జైలులో పెట్టాలని భావించారు. కానీ వారు తిరిగి పోరాడారు. తత్ఫలితంగా, ఈ యుద్ధంలో, ఒక గూఢచారి చంపబడ్డాడు, మరొకరిని ఖైదీగా తీసుకుని మదీనాకు తిరిగి తీసుకు రాబడ్డాడు.” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజిలు 741-743)**

మిగిలిన వివరాలను తరువాత వివరిస్తాను, ఇన్షా-అల్లాహ్.

పాకిస్తాన్ కోసం ప్రార్థనలు చేయండని నేను మీకు గుర్తు చేస్తున్నాను. అక్కడ పరిస్థితులు ఇప్పుడు ఇంకా భయంకరముగా మారుతున్నాయి. పాలకులు మరియు ప్రభుత్వం తీవ్రవాద మతాధికారుల చేతుల్లో ఉన్నట్లు అనిపిస్తుంది. గతంలో, మన మసీదుల మినార్లు లేదా గోపురాలను కూల్చివేస్తున్నారు అనే వార్తలు మనకు వచ్చేవి. కానీ నిన్ననే, దస్కాలో రోడ్డు నిర్మించాలనే ముసుగులో, వారు మొదట తమకు ఎంత స్థలం అవసరమో బుల్డోజర్‌తో ఆ ప్రాంతాన్ని మాత్రమే క్లియర్ చేస్తామని తెలియజేస్తూ నోటీసు పంపారు. మసీదు కాంపౌండ్‌లోని ఆ చిన్న ప్రాంతంలో వాష్‌రూమ్‌లు మాత్రమే ఉన్నాయి, అయితే, వారు బుల్డోజర్‌ను తీసుకువచ్చినప్పుడు, మతాధికారుల పట్టుదల మేరకు వారు మొత్తం మసీదును నేలమట్టం చేశారు. ఇది విభజనకు ముందే నిర్మించిన చాలా పాత మసీదు మరియు బహుశా దీనిని చౌదరి జఫ్రుల్లా ఖాన్ సాహిబ్ రజి నిర్మించి ఉండవచ్చు. ఏదేమైనా, వారు ఇప్పుడు ఈ స్థాయికి చేరుకున్నారు. వారిని పట్టుకుని వారి కుట్రలను తిరిగి వారిపైకి తిప్పడానికి త్వరగా మార్గాలను సృష్టించగలవాడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాత్రమే. అందువల్ల, అహ్మదీలు, ముఖ్యంగా పాకిస్తాన్‌లో ఉన్నవారు దుఆలపై దృష్టి పెట్టాలి.

పాలస్తీనాకు సంబంధించి, ఒక ఒప్పందం కుదిరిందని చర్చ జరుగుతోంది. అయితే, కొన్నిసార్లు అది ఖరారు అయిందని వారు అంటున్నారు మరియు మరికొన్నిసార్లు, అందుకు భిన్నంగా చెప్పబడుతుంది. అయినప్పటికీ ఒప్పందం తర్వాత కూడా, సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయంపై, కొంతమంది అనవసరమైన ఆనందాన్ని వ్యక్తం చేయడం ప్రారంభించారు, వాస్తవాననికి ఈ దజ్జల్ శక్తులను విశ్వసించలేమని వారు అర్థం చేసుకోవాలి. వారు ఒక విషయం చెబుతారు కాని మరొకటి చేస్తారు. కాబట్టి, అధికముగా సంతోషించవలసిన అవసరం లేదు. వారి కోసం ప్రార్థనలు అవసరం మరియు ముస్లింలు తమ హక్కులను పొందేందుకు జ్ఞానాన్ని ఉపయోగించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లింలకు జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!.

ప్రస్తుతం, నేను కొంతమంది మృతుల విశిష్టతలను ప్రస్తావిస్తాను మరియు వారి పరోక్ష జనాజ నమాజ్‌ను కూడ చదివించుతాను. మొదటి ప్రస్తావన రబ్వాలోని సదర్ అంజుమాన్ అహ్మదియలో నజీర్ దివాన్‌గా సేవలందించిన గౌరవనీయ షేక్ ముబారక్ అహ్మద్ సాహిబ్ గారిది. వీరు జనవరి 11న 77 సంవత్సరాల వయసులో మరణించారు. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** మృతుడు వసియ్యత్ చేశాడు. పైగా జన్మ:త అహ్మదీయుడు. వారితాత షేక్ ముహమ్మద్ దిన్ సాహిబ్ 1938లో బైఅత్ చేశాడు. వారఋ గురుదాస్‌పూర్ జిల్లాలోని బటాలాకు చెందిన కత్తునంగల్‌కు చెందినవారు.

షేక్ ముబారక్ సాహిబ్ విద్యలో బి.ఎ. పూర్తి చేశాడు మరియు 1966 - 1981 వరకు తాలిమ్-ఉల్-ఇస్లాం ఉన్నత పాఠశాలలో సుమారు 15 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. 1973లో పాఠశాలలు జాతీయం చేయబడిన తర్వాత, వారు ఇతర పాఠశాలల్లో తన పౌర విధులను కొనసాగించారు మరియు బోధనను కొనసాగించారు. అయినప్పటికీ, జమాత్ కోసం వారు సుమారు 40 సంవత్సరాలు పాటు సేవలందించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారి కాలంలో వారు తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లుగా ఒక అభ్యర్థనను ఉంచారు. అది

1982లోఅంగీకరించబడింది. 1982లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబేహ్ రహ్మ గారు జమాత్ శతాబ్ది ఉత్సవాలకు వారిని నాయబ్ వాకిల్‌గా నియమించారు. ఆ తరువాత, వారికి నాయబ్ వాకిల్-ఉల్-మాల్‌గా సేవ చేసే అవకాశం లభించింది. వారు సదర్ అంజుమాన్ అహ్మదియ్యకు అదనపు నాజిర్ బైత్-ఉల్-మాల్‌గా పనిచేశారు. వారు నజీర్ బైత్-ఉల్-మాల్‌గా తరువాత నాజిర్ దివాన్‌గా మరియు తరువాత నాజిర్ రిష్తా నాతాగా కూడా పనిచేశారు మరియు జమాత్‌కు చాలా కాలం సేవ చేసే అవకాశం వారికి లభించింది. అదేవిధంగా, వారు ఉపఖాలైన అన్సారుల్లాహ్‌లో వివిధ పదవులలో పనిచేశారు. ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్య మరియు ముహ్తమీమ్‌గా కూడ సేవలందించారు.

వారి మేనల్లుడు మరియు అల్లుడు మరియు మిషనరీగా సేవలందిస్తున్న హసన్ మహమూద్ సాహిబ్ ఇలా తెలిపారు. "వారు ఎల్లప్పుడు ఖిలాఫత్ పట్ల స్వచ్ఛత, విధేయత కూడిన అనుబంధంను ఏర్పర్చుకోవాలని, ఆర్థిక విషయాలలో జోక్యం చేసుకోవద్దని మిషనరీలకు సలహా ఇచ్చేవారు." మరల ఇలా తెలిపారు. "వారు అత్యంత శ్రద్ధతో ప్రార్థనలు చేసేవారు. తన జీవితంలోని చివరి సంవత్సరాల్లో కూడా నమాజ్‌లు చేయడానికి మసీదుకు వెళ్లడానికి తన వంతు ప్రయత్నం చేసేవారు. అధికారిక జమాత్ సమావేశాలలో అయినా లేదా ప్రైవేట్ సమావేశాలలో అయినా, వారు ఎల్లప్పుడూ ఖిలాఫత్ తో సంబంధాన్ని ఏర్పరచుకోవాలని వారిని ప్రోత్సహించేవారు. వారు ఎల్లప్పుడూ తన సంతానం ఖిలాఫత్ తో అనుబంధంగా ఉండాలని ప్రార్థించేవారు. మరల ఇలా తెలిపారు: 'నేను ప్రతి విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ కు వ్రాస్తాను, వారి నుండి ఏమీ దాచను. నేను తప్పు చేసినా, లోపాన్ని సరిదిద్దుకుని, దాని నుండి ప్రయోజనం పొందగలిగేలా నేను వారికి వ్రాస్తాను." సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, వారు తన జీవిత అంకిత స్ఫూర్తిని అద్భుతమైన రీతిలో నెరవేర్చారు, నేను సదర్ అంజుమాన్ లో సేవ చేస్తున్నప్పుడు వారు నాతో కలిసి పనిచేసినప్పుడు నేను ఆ విషయాన్ని గమనించాను. వారు ప్రాపంచిక కార్యకలాపాల కంటే జమాఅత్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో గొప్ప ఉదాహరణ. ఆయన సరళమైన జీవితాన్ని గడిపారు మరియు తన సమయాన్నంతా అంకితం చేశారు. చాలాసార్లు అధికారిక పర్యటన తర్వాత, ఆయన ఆఫీసుకు వెళ్లి, ఆఫీసు సమయం ముగిసిన తర్వాత సాయంత్రం మరో సందర్భనకు బయలుదేరేవారు. వీలైనంత ఎక్కువ పని చేయడానికి ఆయన ప్రయత్నించేవారు. ఆయన అనారోగ్యం పాలైనందున కొంత విశ్రాంతి తీసుకోవాలని ఆయన పిల్లల్లో ఒకరు ఆయనకు సలహా ఇచ్చారు. ఆయన ఇలా జవాబిచ్చారు: "నేను ఒక్కసారి మాత్రమే పదవీ విరమణ చేస్తాను, అప్పుడే నేను చనిపోతాను." కార్యాలయ సిబ్బంది అందరూ ఆయన పట్ల సంతోషంగా ఉండేవారు. మరియు "వారు ఎల్లప్పుడూ మమ్మల్ని జాగ్రత్తగా చూసుకునేవారు. వారు ప్రతిదీ అంచనా వేసి, వాటిని నెరవేర్చడానికి మరియు మా వ్యక్తిగత అవసరాలను కూడా చూసుకునేవారు." అదేవిధంగా, ఆయన ఇలా వ్రాశాడు: "వారికి చదువుకోవాలనే మక్కువ ఉంది మరియు ఇంట్లో కూడా వారు ఎక్కువ సమయం చదువుకోవడాన్ని నేను చూశాను. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను మరియు మల్ఫూజాత్‌లను లోతుగా అధ్యయనం చేశారు మరియు తన పిల్లలను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించేవారు." వారికి జమాత్ యొక్క అధికారిక నియమాలు మరియు నిబంధనలపై మంచి అవగాహన ఉంది మరియు అటువంటి విషయాలలో అద్భుతమైన తీర్పును అమలు చేసేవారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనకు అనేక లక్షణాలను అనుగ్రహించాడు. అంజుమన్ నియమాలు మరియు నిబంధనలు సవరించబడినప్పుడు, వారు ఆ కమిటీలో సభ్యులుగా ఉన్నారు మరియు ఈ విషయంలో మంచి సలహా ఇచ్చేవారు.

కరాచీకి చెందిన బైతుల్-మాల్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ దావుద్ అహ్మద్ ఇలా తెలిపారు. "నేను షేక్ సాహిబ్ పర్యవేక్షణలో నజారత్ బైతుల్‌మాల్ ఆమద్‌లో 23 సంవత్సరాలు పనిచేశాను. మాతో పనిచేయడంలో వారు అద్భుతమైన ప్రేమపూర్వక విధానాన్ని కలిగి ఉన్నారు. ఏదైనా లోపం ఉంటే, వారు ఓపికగా వివరించేవారు మరియు మేము బాగా చేస్తే, వారు మమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందించేవారు. షేక్ సాహిబ్ తమతో ప్రత్యేక బంధాన్ని కలిగి ఉన్నట్లు ప్రతి సిబ్బంది సభ్యుడు భావించేవారు. ప్రతి సిబ్బంది సభ్యుడి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సమస్యలపై వారు చాలా శ్రద్ధ తీసుకునేవారు. మరియు వీలైనంత వరకు వారికి మద్దతు ఇచ్చేవారు. " సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి మన్ననలను మరియు దయను ప్రసాదించుగాక!. వారి జ్ఞాపకార్థం భార్య, ఆరుగురు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నారు.

రెండవ ప్రస్తావన ఖతార్‌కు చెందిన గౌరవనీయులైన ముహమ్మద్ మునీర్ ఆదిల్బీ సాహిబ్ గారిది. వారు కూడ ఇటీవల 76 సంవత్సరాల వయసులో మరణించారు. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.** వారికి ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తె ఉన్నారు. అందరూ ఖతార్‌లో నివసిస్తున్నారు.

ముసల్లం దరోబీ సాహిబ్ ఇలా తెల్పుచున్నారు. "వారి ద్వారానే నేను మరియు నా సోదరుడు అహ్మదీయత్‌ను అంగీకరించాము. వారు ప్రచారంలో చాలా చురుకుగా ఉండేవారు, గొప్ప వక్త, చాలా తెలివైనవారు మరియు ఇస్లామిక్ బోధనల రచయిత." 1984 ప్రారంభంలో వారు బైఅత్ చేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబేహ్ రహ్మ గారిని కలిసిన తరువాత వారు లండన్‌లో ఎక్కువ కాలం గడిపారు, అక్కడ వారు లిఖా మాల్ అరబ్ మరియు అనేక ఇతర కార్యక్రమాలను అనువదించారు. వారు పదికి పైగా పుస్తకాలను రచించారు, వాటిలో ఏడు అహ్మదీయత్ ప్రచారానికి సంబంధించిన అంశాలపైనే గలవు. వారు ఆలస్యంగా చేరినప్పటికీ, చాలా గొప్ప కార్యాన్ని సాధించారు. సిరియాలో, వారు తబ్లిగ్ కార్యదర్శిగా మరియు తర్బియ్యత్ కార్యదర్శిగా పనిచేశారు. వారి ప్రయత్నాల ద్వారా డజన్ల కొద్దీ ప్రజలు అహ్మదీయత్‌ను స్వీకరించారు. వారి తబ్లిగ్ ప్రయత్నాలు హోమ్స్ అరబ్ పట్టణంలో అహ్మదీయత్ స్థాపనకు దారితీశాయి. తత్ఫలితంగా, అహ్మదీయత్ వ్యతిరేకులు ఒక సందర్భంలో ఆయన కారును తగలబెట్టారు. వారి చర్చలు మరియు బహిరంగ కార్యకలాపాల కారణంగా, అధికారులకు ఫిర్యాదులు అందాయి, ఫలితంగా వారు హోమ్స్ అరబ్ ప్రాంతానికి చెందిన కొంతమంది స్థానిక సభ్యులతో కలిసి 1989లో గత ప్రభుత్వంలో అనేక నెలలు జైలు శిక్ష అనుభవించారు. సిరియాలో పరిస్థితి దిగజారుతున్న సమయంలో వారు తన కుటుంబంతో కలిసి ఖతార్‌కు వలస వెళ్లారు.

సిరియాలోని జమాత్ స్థానిక అధ్యక్షుడు వసీం గారు ఇలా వ్రాస్తున్నారు, "వారు అనేక పుస్తకాలను రచించారు. ఫలితముగా అహ్మదీయ లైబ్రరీ అనేక పుస్తకాలతో నిండిపోయింది. ఆయన అహ్మదీయ బోధనలను సరళమైన మరియు వివరముగా ప్రస్తావించారు. వాటి ద్వారా, చాలా మంది అహ్మదీయత్‌ను స్వీకరించారు."

బాసిల్ ఆదిల్బీ సాహిబ్ ఇలా వ్రాసారు. "వారు తన జీవితంను అహ్మదీయత్ సేవకు అంకితం చేశారు మరియు ఖిలాఫత్ యొక్క నిజమైన అభిమాని. వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబేహ్ రహ్మ గారికి అనువాదకుడిగా పనిచేశారు. ఇంగ్లీష్ నుండి అరబిక్‌లోకి అనువదించారు. వారు అహ్మదీయత్ యొక్క వీరాభిమాని. అహ్మదియ్యత్ ప్రచారం మరియు వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేశారు. వారు సిరియాలోని అనేక మంది అహ్మదీయులకు మార్గదర్శకత్వం వహించే మార్గంగా మారారు." అహ్మదియ్యత్ ,ఇస్లాంను ప్రచారం చేయడానికి, వారు వివిధ దేశాలలో పర్యటించారు. 2013లో, సిరియన్ సంక్షోభం కారణంగా, వారు ఖతార్‌కు మకాం మార్చారు. అక్కడ, వారు అహ్మదీయత్ మరియు ఖిలాఫత్ గురించి ఫేస్‌బుక్‌లో చురుకుగా వ్రాసేవారు. మరియు ఆసక్తిగల వ్యక్తులతో సన్నిహితంగా ఉండేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశం యొక్క సత్యానికి బలమైన సాక్ష్యాలను అందించే ఖురాన్ మరియు సున్నత్‌లపై లోతైన అంతర్దృష్టి కల్గిన గొప్ప వాగ్ధాటి వక్త. ఖిలాఫత్ యొక్క గొప్పతనాన్ని మరియు రక్షణను నొక్కి చెబుతూ వారు ఇంగ్లీష్ నుండి అరబిక్‌కి అనేక పుస్తకాలను కూడా అనువదించారు. వారు తన మొత్తం ఉనికిని, తన నాలుకను, కలాన్ని మరియు జీవితాన్ని అహ్మదీయత్ యొక్క ప్రచారం మరియు రక్షణకు అంకితం చేశారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న వారి దృఢత్వం అసాధారణమైనది, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశంలోని సత్యంపై వారికున్న విశ్వాసం కారణంగా వారి కుటుంబం మరియు డమాస్కస్ ప్రజల నుండి గణనీయమైన కష్టాలను భరించారు.

నిజార్ అజీబ్ సాహిబ్ ఇలా తెలిపారు. "నాకు ఆదిల్బీ సాహిబ్ ద్వారా అహ్మదీయత్ పరిచయం అయింది. గౌరవనీయులైన ఖలీద్ ఇజామ్ సాహిబ్ దజ్జాల్ గురించి వారు రాసిన ఒక పుస్తకం నాకు చాలా జ్ఞానోదయం కలిగించింది. అది నా మొత్తం దృక్పథాన్ని మార్చేసింది. ఆ తర్వాత, నేను వారు రాసిన 'ది కిల్లింగ్ ఆఫ్ అపోస్టేట్స్' అనే పుస్తకాన్ని, ఆ తర్వాత 'జిన్' అనే పుస్తకాన్ని చదివాను. నేను వారిని ఫోన్‌లో సంప్రదించాను, తరువాత, ఖలీద్ ఇజామ్ సాహిబ్ మరియు నేను బైఅత్ చేసాము. వారు మా బైఅత్ గురించి తెలుసుకున్నప్పుడు, చాలా సంతోషించారు."

డాక్టర్ ఇమ్రాన్ రెహమాన్ సాహిబ్, సదర్ జమాత్ ఖతార్ మాట్లాడుతూ, వారు చాలా వినయంగా ఉండేవారని మరియు జమాత్ వ్యవస్థతో ఎల్లప్పుడూ బలమైన సంబంధాన్ని కలిగి ఉన్నారని చెప్పారు. ఖిలాఫత్ పట్ల వారికి ఉన్న ప్రేమ మరియు విధేయత అసాధారణమైనవి. ఎం.టి.ఏ ద్వారా వారు నా జుమా ప్రసంగాలను మరియు నా ఇతర కార్యక్రమాలను చూసేవారు. ఈ విషయాన్ని కూడా వ్యక్తపరిచేవారు. చందాలు చెల్లించడంలో వారు ముందంజలో ఉండేవారు. వారు తమ చందాలను మొదటి సమయంలో చెల్లించే వారు. వారు తమ మరణానికి కొన్ని రోజుల ముందు, తనను, ఆ మిషనరీని, ఆర్థిక కార్యదర్శిని ఇంటికి పిలిచి, వక్ఫ్-ఎ-జాదిద్ కోసం తన చందాలను తీసుకోమని కోరారని చెప్పారు. తప్పుడు నివేదికల కారణంగా, అక్కడి భద్రతా అధికారులు వారి కోసం వెతికారు, కానీ వారిని వదిలివేశారు.

ఎవరో వారిని గురించి రాశారు, అనేక సందర్భాల్లో వారు సిరియాలోని టీవీ కార్యక్రమాలకు ఆహ్వానించబడ్డారని, అక్కడ వారు ఇస్లాం ధర్మం, మతభ్రష్టులను శిక్షించడాన్ని వ్యతిరేకిస్తుందని ప్రముఖ పండితులతో చర్చలు జరిపారు. దీని కారణంగా వారికి మరణ బెదిరింపులు వచ్చాయి, వాటిలో కొన్ని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయబడ్డాయి. వారు ఫేస్‌బుక్ పేజీని కూడా నడిపారు, అక్కడ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల నుండి ఉపదేశాలను పోస్ట్ చేసేవారు.

దానిని అహ్మదీయులూ, అహ్మదీయులేతర వారూ అనుసరించారు. వారు తన జీవితాంతం తన కలం, తన మాటలతో చివరి శ్వాస వరకు దృఢంగా ఉన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశాన్ని వ్యాప్తి చేయడంను మరియు దేవుని నిజమైన విశ్వాసాన్ని ప్రపంచానికి వ్యాప్తి చేయడంను వారు తమ ప్రధాన బాధ్యతగా భావించేవారు. వారికి వీలైనప్పుడల్లా సంభాషణల పరంను అహ్మదీయత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతను మరియు వారి సందేశాన్ని ప్రచారం చేయడం వైపు మలిచే ప్రయత్నించేవారు. అల్లాహ్ వారికి మన్ననలను మరియు దయను ప్రసాదించుగాకా!. వారి పిల్లలకు వారి సద్గుణాలను నిలబెట్టుకోవడానికి మరియు వారి స్థానాన్ని ఉన్నతీకరించడానికి వీలు కల్పించుగాకా!.

మూడవ ప్రస్తావన అబ్దుల్ బారి తారిక్ సాహిబ్ గారిది. వీరు వక్ఫ్-ఎ-జాదిద్ రబ్వాలో కంప్యూటర్ విభాగానికి ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్నారు. వీరు ఇటీవలే మరణించారు. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.**

సదర్ సాహిబ్ వక్ఫ్-ఎ-జాదిద్ గారు ఇలా వ్రాసారు. అహ్మదీయత్ వారి కుటుంబంలో, సియాల్‌కోట్ జిల్లాలోని ఘాటిలియన్‌కు చెందిన వారి ముత్తాత చౌదరి ముహమ్మద్ యార్ సాహిబ్ ద్వారా చేరుకున్నది. వారి ముత్తాత 1903లో ఒక లేఖ ద్వారా బైఅత్ చేసి అహ్మదీయత్‌ను అంగీకరించారు. మృతుడి తాత చౌదరి గులాం ఖాదిర్ సాహిబ్ జన్మతః అహ్మదీ. మృతుడు కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్సీ చదివి, ఆపై కరాచీలో పనిచేశాడు. ఆ తర్వాత అతనికి క్యాన్సర్ వచ్చింది, కాని కోలుకున్నాడు. మరల క్యాన్సర్ తిరిగి వచ్చింది. అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మగారికి లేఖ రాశాడు, హుజూర్ రహ్మగారు అతనికి కొంత హోమియోపతిక్ మెడిసిన్ పంపారు. మరింత హోమియోపతి చికిత్సను కొనసాగించమని చెప్పారు. అదే సమయంలో, వారు జీవితంను సమర్పించారు. దానిని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మగారు ఆమోదించారు. మరియు వారిని తహ్రీక్-ఎ-జాదిద్‌కు పంపారు. తరువాత వారు వక్ఫ్-ఎ-జాదిద్‌కు నియమించబడ్డాడు. అన్ని కార్యాలయాలను కంప్యూటరీకరించడంతో పాటు, ఇతర జమాత్ సంస్థల కార్యాలయాలలో కూడా వారు గొప్పగా పనిచేశారు. వాస్తవానికి, పాకిస్తాన్ బయట కూడా, నైజీరియాలోని కానోలోని జమాత్ ఆసుపత్రి మరియు బెనిన్‌లోని అహ్మదియా ఆసుపత్రిలోని వ్యవస్థలను కంప్యూటరీకరించే అవకాశం వారికి లభించింది. వాస్తవానికి, కానోకు చెందిన ఒక వైద్యుడు వారి వ్యవస్థ కంప్యూటరీకరించబడాలని వారు కోరుకున్నప్పుడు, దానికి లక్షలాది రూపాయలు ఖర్చయ్యేదని, అతి తక్కువలో చూసిన కూడ వేల డాలర్లలో ఖర్చు వస్తుందని వ్రాసారు. అయితే, మృతుడు అక్కడ ఒక నెల రోజులు ఉన్నప్పుడు, అన్ని పనులను అతి తక్కువ ఖర్చుతో చేశాడు.

మృతునికి తల్లి, భార్య, ఒక కుమారుడు మరియు ఐదుగురు తోబుట్టువులు ఉన్నారు. అనారోగ్యం నుండి కోలుకున్న తర్వాత తన జీవితాన్ని అంకితం చేస్తానని వారు వాగ్దానం చేశారు. ఆ తర్వాత మృతుడు అనారోగ్యం నుండి కోలుకున్నాడు. కాబట్టి మృతుడు 21 సంవత్సరాల పాటు తన అంకిత స్ఫూర్తి కోసం పగలు మరియు రాత్రిని పట్టించుకోకుండా నిస్వార్థంగా పనిచేశాడు. జీవిత సమర్పితులు అనుకరించదగిన ఉదాహరణను ఆయన స్థాపించారు. అన్సారుల్లాహ్ మర్కజీయాలో కూడ వీరు ఖాయిద్‌గా కూడ సేవలందించారు. అక్కడికే వెళ్ళుటకు సిద్ధమవుచున్నారు. అంతలోనే గుండెపోటు రావడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు.

సదర్ అన్సరుల్లా, డాక్టర్ సుల్తాన్ సాహిబ్ ఇలా తెలిపారు. మృతుడు ఉపశాఖల, జమాఅత్, ఖిలాఫత్ వ్యవస్థల పట్ల ఎంతో విధేయతతో ఉండేవారు. వారు తమ అంకితభావాన్ని పూర్తి బాధ్యతతో నెరవేర్చినారు. ఎల్లప్పుడూ జమాఅత్‌కు సేవ చేయడంలో నిమగ్నమై ఉండటంలో ఆయన ఆనందాన్ని పొందారు మరియు తన బాధ్యతలను నెరవేర్చడంలో ఆనందాన్ని పొందారు. ఎవరో ఒకరు మీరు ప్రజల పనులు చేస్తున్నారు కావున వారి నుండి ఎంతో కొంత తీసుకోండి అని అన్నారు. (అతను చాలా శ్రమతో సాఫ్ట్‌వేర్‌ను సృష్టిస్తాడు.) అందుకు వారు నేను జీవిత సమర్పితుడిని. కావున నేను దేవుని నుండి తన ప్రతిఫలాన్ని పొందుతానని చెప్పారు. జీవిత అంకిత స్ఫూర్తిని వారు అద్భుతమైన రీతిలో నెరవేర్చారు, నేను చెప్పినట్లుగా, జీవిత సమర్పిత శుభములపై వారికి పూర్తి నమ్మకం ఉండేది. మరియు తన చివరి శ్వాస వరకు సేవ చేస్తానని అతను ప్రతిజ్ఞ చేశాడు, దానిని అతను నెరవేర్చాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి తన దయ మరియు మన్ననలను ప్రసాదించుగాకా!.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

(12వ పేజి తరువాత చదువుము)

'హజ్రత్ ముహ్రిజ్రా తర్వాత కొద్దిసేపటికే హజ్రత్ అబూ ఖతాద రజి వచ్చారు. దైవ ప్రవక్త యొక్క గుర్రపు స్వారీ, అయినా హజ్రత్ అబూ కతాద రజి'అబ్దుర్ రెహ్మాన్ బిన్' ఉయైనాతో యుద్ధంలో నిమగ్నమయ్యారు. వారు దూకడం ప్రారంభించారు, పోరాటంలో, 'ఉయైనా కుమారుడు ఈ హజ్రత్ అబు ఖత్ అహ్రత్ కాళ్లను కత్తిరించాడు. అతనిని చంపి, అతని శత్రు గుర్రాన్ని ఎక్కాడు.

**(సాహిహ్ ముస్లిం, వాల్యూం. 9, కితాబ్-ఉల్-జిహాద్ వా అల్-సైర్, హదీస్ 3358, పేజీలు. 233-235) (షరాహ్ జుర్కానీ అల్-మవాహిబ్ అల్-లదున్నియ్యా, వాల్యూం. 3, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ పేజి. 114) (అల్-హుదా వా అల్-రిషాద్, వాల్యూం 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజీలు 98-99)**

హజ్రత్ అబూ ఖతాదా (రజి) మసాదా ఫజారితో జరిగిన యుద్ధం గురించి కూడా ప్రస్తావించబడింది. ఒక కథనం ప్రకారం, హజ్రత్ అబూ ఖతాదా రజి శత్రువుల దాడి గురించి తెలుసుకున్నప్పుడు, ప్రవక్త తన సహచరులతో కలిసి మదీనా నుండి తనియతుల్ వాడా నుండి వచ్చేటప్పుడు ఉహుద్ పర్వతం మార్గంలో ఉన్న ఒక చిన్న నల్ల పర్వతం అయిన జుబాబ్ వైపు బయలుదేరారు. అబూ ఖతాదా అతని వద్దకు వెళ్ళాడు మరియు ప్రవక్త (రజి) ఇలా అన్నారు, "ఓ అబూ ఖతాదా, బయలుదేరు, అల్లాహ్ నీకు సహాయం చేస్తాడు." హజ్రత్ అబూ ఖతాద రజి ఇలా అంటున్నారు, ఆయన మరొక వ్యక్తితో కలిసి బయలుదేరాడు మరియు వారు త్వరగా శత్రువును చేరుకున్నారు. అబూ ఖతాదహ్ సహచరుడు ఇలా అన్నాడు, "అబూ ఖతాదహ్ మీరు ఏమనుకుంటున్నారు? వారితో పోరాడటానికి మాకు బలం లేదు." అతను ఇలా అన్నాడు, "నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వచ్చే వరకు వేచి ఉండాలని మీరు చెబుతున్నారా?" అంటే, వారిద్దరూ దాడి చేయడం కంటే మొత్తం సైన్యం బలోపేతం కోసం అతను వేచి ఉండాలి. అబూ ఖతాదహ్ ఇలా అంటాడు, "నేను అతను ఒక వైపు నుండి దాడి చేయాలని కోరుకున్నాను మరియు నేను మరొక వైపు నుండి దాడి చేస్తాను అని నేను చెప్పాను." అప్పుడు ఇద్దరూ దాడి చేసి శత్రువుకు ఇబ్బంది కలిగించారు. శత్రువు వారిపై బాణాలు వేయడంతో అతని నుదిటిపై బాణం పడింది. హజ్రత్ అబూ ఖతాద రజి ఇలా అంటున్నారు, "నేను బాణాన్ని బయటకు తీశాను, నేను ఒక ఇనుప ముక్కను తీసినట్లు అనిపించింది. నేను ముందుకు నొక్కాను మరియు కవచం ధరించిన ఒక వేగవంతమైన గుర్రపు స్వారీ నా ముందుకి వచ్చాడు. అతను నన్ను గుర్తించాడు కానీ నేను అతన్ని గుర్తించలేదు. అతను, 'ఓ అబూ ఖతాదా!, అల్లాహ్ నిన్ను మరియు నన్ను కలిసేలా చేసాడు' అని అన్నాడు. అతను తన ముఖం నుండి కవచాన్ని తీసివేసాడు మరియు అతను మసాదా ఫజారి అయ్యాడు. అతను, 'నీకు ఏది ఇష్టం? కత్తి యుద్ధం? దూసుకుపోతున్నావా? నువ్వు ఎలా పోరాడాలనుకుంటున్నావు? నువ్వు కత్తులు, ఈటెలు ఉపయోగించాలనుకుంటున్నావా లేదా కుస్తీ పట్టడానికి ఇష్టపడతావా?' అని అడిగాడు. అది అతని ఇష్టం అని మరియు అతను తనకు నచ్చినదాన్ని ఎంచుకోవచ్చని నేను చెప్పాను. అతను, 'అప్పుడు కుస్తీ పట్టడం అంతే' అని అన్నాడు. (ఆ సమయంలో యుద్ధానికి ఇవి ప్రత్యేకమైన మార్గాలు.) అతను తన సవారి నుండి దిగారు. నా గుర్రాన్ని ఒక చెట్టుకు కట్టివేసి, నా ఆయుధాలను అక్కడే వదిలేశాను మరియు అతను కూడా అదే చేసాడు. అప్పుడు మేము పోరాడటం ప్రారంభించాము మరియు అల్లాహ్ నాకు అతనిపై విజయం ప్రసాదించాడు. నేను అతని పైన ఉన్నాను మరియు నేను లేచి, తీసుకోవాలనుకున్నాను. నా కత్తి మరియు అతను కూడా అతనిని తీసుకోవాలి. మేము రెండు సైన్యాల మధ్య ఉన్నాము మరియు అందువల్ల మనలో ఎవరిపైనైనా దాడి జరిగి ఉండవచ్చు. నా తలకు ఏదో తగిలింది మరియు మేము పోరాడుతున్నప్పుడు మసాదా ఆయుధాలను చేరుకున్నాము. నేను నా చేయి చాచి అతని కత్తిని పట్టుకున్నాను. అతను తన కత్తిని చేతిలో పట్టుకుని ఉండటం చూసి, 'ఓ అబూ ఖతాదా, నన్ను విడిచిపెట్టు' అని అన్నాడు. నేను, 'వద్దు, ఇప్పుడు నువ్వు నరకానికి శిక్ష విధించబడతావు' అని చెప్పి, అతన్ని చంపాను. నేను అతనిని నా దుప్పటిలో చుట్టి, అతని బట్టలు నేనే ధరించి, అతని ఆయుధాలను తీసుకున్నాను. మేము పోరాడుతున్నప్పుడు, నా గుర్రం శత్రువు వైపు పరిగెత్తింది మరియు వారు దానిని నడుము నరికివేశారు. నేను త్వరగా ముందుకు వెళ్లి మసాదా మేనల్లుడిని పట్టుకున్నాను, అతనితో మరో 17 మంది గుర్రపు సైనికులు ఉన్నారు. నేను వారికి సూచించాను మరియు వారు వేచి ఉన్నారు. తరువాత, నేను వారి దగ్గరికి వచ్చినప్పుడు, నేను వారిపై దాడి చేసాను మరియు మసాదా మేనల్లుడిని ఈటెతో కొట్టి అతని మెడ విరిచాను. అతని సహచరులు పారిపోయారు మరియు హజ్రత్ సలామా బిన్ అక్వా' రజి దాడి సమయంలో శత్రువు వదిలిపెట్టిన ఒంటెలను నేను స్వాధీనం చేసుకున్నాను.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూం. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియత్, బీరూట్, పేజీలు. 99-100) (ఫుర్హాంగ్-ఎ-సిరత్, జవార్ అకాడమీ, పే. 125) (సాహిహ్ అల్-బుఖారీ, కితాబ్-ఉల్-మఘాజీ19, హదీ4)**

ఈ యుద్ధానికి సంబంధించి మిగిలిన వివరాలు, ఇన్షా-అల్లా, భవిష్యత్తులో ప్రస్తావించబడతాయి.

# జుమా ప్రసంగము

**ఆం సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి యుద్ధాల గురించి ఇక్కడ చర్చ జరుగుతోంది. ఈ సందర్భంలో, నేను ఈ రోజు ప్రస్తావించబోయే మొదటి యుద్ధం కుర్జ్ బిన్ జాబిర్ యుద్ధం. ఈ యుద్ధం హిజ్రి ఆరవ సంవత్సరం షవ్వాల్‌లో ఉరానియ్యిన్ ప్రజలతో జరిగింది.**

---

**ఇప్పుడు నేను మరొక యుద్ధంను ప్రస్తావిస్తాను, దీనిని ధీ ఖర్ద్ యుద్ధం అని పిలుస్తారు. ఇది ఎప్పుడు జరిగిందనే దానిపై చరిత్రకారులు మరియు హదీసు పండితులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 జనవరి 2024, ( 24 సులహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఆం సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి యుద్ధాల గురించి ఇక్కడ చర్చ జరుగుతోంది. ఈ సందర్భంలో, నేను ఈ రోజు ప్రస్తావించబోయే మొదటి యుద్ధం కుర్జ్ బిన్ జాబిర్ యుద్ధం. ఈ యుద్ధం హిజ్రి ఆరవ సంవత్సరం షవ్వాల్‌లో ఉరానియ్యిన్ ప్రజలతో జరిగింది. **(అత్తబ్ఖాతుల్-కుబ్రా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజీ. 71)**

కొంతమంది ఇది సయీద్ బిన్ జైద్ యుద్ధర అని నమ్ముతారు. అయితే, ఇది కుర్జ్ బిన్ జాబిర్ యుద్ధమే అని ఎక్కువ మంది చెప్పారు. ఇది జరీర్ బిన్ అబ్దుల్లా యుద్ధం అని ఒక కథనం చెబుతోంది. అయితే, ఈ కథనం కూడా తిరస్కరించబడింది. ఈ యుద్ధం జరిగిన 4 సం॥లకు జరీర్ బిన్ అబ్దుల్లా ఇస్లాంను స్వీకరించాడు. **(సీరతుల్-హలబియా, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరూట్, పేజీ. 260)**

ఈ యుద్ధం గల కారణం ఇలా గలదు. కొంతమంది వ్యక్తులు దైవ ప్రవక్త (స) వద్దకు వచ్చారు. బుఖారీలో, జిహాద్ మరియు దియాత్ పుస్తకంలో హజ్రత్ అనస్ రజి " వచ్చిన ఎనిమిది మంది వ్యక్తులు 'ఉక్ల్ మరియు' ఉరైనా తెగలకు చెందినవారని" వివరించారు. ఇబ్న్ జరీర్ మరియు అబూ 'అవానా ప్రకారం, నలుగురు 'ఉరైనా'కు చెందినవారు మరియు ముగ్గురు 'ఉక్ల్'కు చెందినవారు, అయితే ఎనిమిదవ వ్యక్తి ఏ తెగకు చెందిన వాడో తెలియదు. అతని కుటుంబ నేపథ్యం తెలియదు. వారు దైవ ప్రవక్త (స) వద్దకు వచ్చి ఇస్లాం గురించి సంభాషించారు. మరొక కథనంలో, వారు ఇస్లాంను అంగీకరించారని మరియు ఆ సమయంలో అందరూ అనారోగ్యంతో ఉన్నారని నమోదు చేయబడింది. వారు చాలా బలహీనంగా ఉన్నారని, పసుపు రంగులో ఉన్నారని మరియు వారి కడుపులు విస్తరించాయని అబూ 'అవానా చెప్పారు. వారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! మాకు రక్షణ కల్పించండి మరియు మాకు ఆహారం ఇవ్వండి" అని అన్నారు. అందువల్ల, వారిని మసీదు నబ్వీ ఆవరణలో ఉంచారు. వారు కోలుకున్న తరువాత వారి శరీరానికి మదీనా వాతావరణం అనుకూలించలేదు. అనగా ఆకలి కారణంగా మరియు అలసట కారణంగా వారు అనారోగ్యానికి గురైనారు. కాని ఇప్పుడు ఆరోగ్యం కుదుట పడింది. కాని సాధారణంగా, మదీనా వాతావరణం వారికి సరిపోలేదు. ఇబ్న్ ఇషాక్ ప్రకారం, వారు మదీనా వాతావరణం అనుకూలంగా లేదని భావించి బలహీనంగా మారారు. వారు ఒక కోణం నుండి కోలుకున్నప్పటికీ, వారి బలహీనత ఆకలికి సంబంధించినది కాబట్టి, వారు ఇతర అనారోగ్యాల కారణంగా అనారోగ్యానికి గురయ్యారు. ఏదేమైనా, ఒక కథనం ప్రకారం ఆ సమయంలో, మదీనాలో బిర్సామ్ అని పిలువబడే ఒక వ్యాధి వ్యాపించిందని చెప్పబడింది. బిర్సామ్ అనేది మెదడును ప్రభావితం చేసే ఒక వ్యాధి, ఇది తల మరియు ఛాతీపై వాపును కలిగిస్తుంది. వారు ఇలా అన్నారు, "ఈ వ్యాధి ఇప్పటికే ఇక్కడికి చేరుకుంది మరియు మదీనా వాతావరణం మాకు అనుకూలించడం లేదు. మేము పశువులకు యజమానులం, కాని రైతులం కాదు. దయచేసి మాకు పాలు ఇప్పించండి అని వేడుకున్నారు. అందుకు దైవ ప్రవక్త (స) మా వద్ద వేరే ఏర్పాట్లు ఏమీ లేవు కావున మీరు పాలు ఇచ్చు ఒంటెల వద్దకు వెళ్ళవచ్చును అని వారిని ఒంటెలు ఉన్నటు వంటి కంచెవద్దకు పంపారు. ఒక కథనంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారిని ఫైఫా-ఉల్-ఖబర్ పచ్చిక మైదానానికి పంపారని నమోదు చేయబడింది. ఫైఫా-ఉల్-ఖబర్ మదీనా సమీపంలోని బంజరు ప్రాంతం.

మొత్తానికి ఈ కథనం ద్వారా వారు మదీనాలో ఎక్కువ కాలం ఉండలేదని, కానీ చాలా త్వరగా వెళ్లిపోయారని మరియు ఒంటెల పాలు తాగిన తర్వాత వారి ఆరోగ్యం మెరుగుపడిందని తెలుస్తుంది.

మరొక కథనంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని దానధర్మాలకు కేటాయించిన ఒంటెల వద్దకు వెళ్లి వాటి పాలు తాగడానికి అనుమతించారని నమోదు చేయబడింది. అందువల్ల, వారు ఈ ఒంటెల వద్దకు వెళ్లి వాటి పాలు తాగారు. వారు కోలుకున్న తరువాత మరియు వారి శరీరాలు సాధారణ స్థితికి తిరిగి వచ్చినప్పుడు మరియు వారి కడుపు పరిమాణం తగ్గినప్పుడు, వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత మతభ్రష్టతను అనుసరించి పాలు ఇచ్చునట్టి ఆడ ఒంటెలను తోలుకోని పారిపోయారు.

ఒక వైపు, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దయతో వ్యవహరించిన విధానం. మరొక వైపు, కోలుకున్న తరువాత మోసపూరితంగా ప్రవర్తించే వారి ప్రవర్తన ఉంది.ఆ అవిశ్వాసులు పాలు ఇచ్చునట్టి ఒంటెలను తీసుకోని పారిపోయిన సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి విముక్తి పొందిన బానిస యాసర్ మరియు అతని కొంతమంది సహచరులు వారిని పట్టుకున్నారని చెప్పబడింది. మొత్తానికి ముస్లింలు వారికి సవాలు విసిరారు. మరియు వారిని పట్టుకున్నారు. అందుకు అవిశ్వాసులు ఎదురు తిరిగినారు. ముసల్మానులు కూడ పోరాడినారు. ఒంటెలను దొంగతనం చేసిన ఈ దొంగలు, దోపిడి దారులు ఒంటెల కాపాల దారులైన ముసల్మానులను హత్య చేశారు. ఆ తరువాత వారు కంచెల వైపు పరుగెత్తారు. ముందుగా వారు యాసర్ చేతులు మరియు కాళ్ళను నరికి, అతని నాలుక మరియు కళ్ళలో ముళ్ళు పొడిచి అతను చనిపోయేలా చేశారు. ఆ తరువాత ఇతర ఒంటెల కాపరులను కూడా చంపారు. ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, "వారు నా సహచరులను చంపారు!" అని అన్నాడు. వారిలో ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు. అతను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, వారు ఆడ ఒంటెలను తీసుకెళ్లారని చెప్పాడు.

ముహమ్మద్ బిన్ ఉమర్ కథనం ప్రకారం, బాను అమర్ బిన్ అఫ్‌కు చెందిన ఒక మహిళ తన గాడిదపై స్వారీ చేస్తూ, ఒక నిర్దిష్ట ప్రదేశానికి వచ్చి చెట్టు కింద పడుకున్న యాసర్‌ను దాటింది. ఆమె అతనిని దాటినప్పుడు, అతను అప్పటికే మరణించాడు. ఆమె తన ప్రజల వద్దకు తిరిగి వచ్చి సంఘటన గురించి తెలియజేసింది. ఆ విధంగా, ఆమె ప్రజలు కూడా వచ్చారు, వారు యాసర్ మృతదేహాన్ని మోసుకెళ్లి కుబా వైపు తీసుకువచ్చారు.

సహీ ముస్లింలో ఒక కథనంలో ఇలా గలదు. అన్సార్లకు చెందిన 20 మంది యువకులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నారు. వారిని హుజూర్ (స) పంపించారు. ఒక కథనంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి బాటలను అనుసరించడానికి ఇరవై మంది గుర్రపు సైనికులను పంపారని ప్రస్తావించబడింది, అంటే వారు వెళ్లిపోయిన తర్వాత మరియు వార్త హుజూర్ (స)కు చేరిన తర్వాత, వారిని పట్టుకోవడానికి హుజూర్ (స) వారి వెనుకాల ప్రజలను పంపారు. వారిలో కొంతమంది పేర్లు కూడా నమోదు చేయబడ్డాయి, వారిలో సల్మా బిన్ అక్వా',

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

అబూ రుహామ్, అబూ జర్ గిఫారీ, బురైదా బిన్ హుసైబ్, రఫీఅ బిన్ మకీస్, అతని సోదరుడు జుందుబ్, బిలాల్ బిన్ హారిస్, అబ్దుల్లా బిన్ అమర్ బిన్ ఔఫ్ ముజనీ, జువాల్ బిన్ సురఖా సఅల్బీ మరియు సువైద్ బిన్ సఖ్ర్ జుహైని ఉన్నారు. ఈ వ్యక్తులందరూ ముహాజిరీన్ వర్గానికి చెందినవారు, మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుర్జాన్ బిన్ జాబిర్ ఫిహర్‌ని వారి నాయకుడిగా నియమించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారిని శత్రువును వెంబడించడానికి పంపారు మరియు వారి పాదముద్రలను అనుసరించడానికి వారితో ఒక ట్రాకర్‌ను కూడా పంపారు. ప్రవక్త (స) శత్రువులను ఉద్దేశించి ఇలా ప్రార్థించారు: "ఓ అల్లాహ్, వారి మార్గంలో వారికి ఆటంకం కలిగించుము మరియు ఒంటె చర్మం కంటే వారిని సన్నగా చేయుము" అంటే వారు మరింత దూరం ప్రయాణించలేరు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని దారి తప్పేలా చేశాడు మరియు వారు అదే రోజు పట్టుబడ్డారు. తెల్లవారిన తరువాత వారిని ప్రవక్త (స) ముందుకు తీసుకువచ్చారు. ఈ 20 మంది వ్యక్తులు వారిని బంధించి హుజూర్ (స) వద్దకు తీసుకువచ్చారు. ఒక కథనంలో, కుర్జ్ బిన్ జాబిర్ మరియు అతని సహచరులు రాత్రి పొద్దుపోయే వరకు వారి కోసం వెతికారని ప్రస్తావించబడింది. అందువలన, వారు రాత్రి హర్రాలో గడిపారు. ఆ తరువాత తెల్లవారింది. కానీ శత్రువులు ఎక్కడికి వెళ్ళారో వారికి అర్థం కాలేదు. అకస్మాత్తుగా, వారు ఒంటె భుజం మాంసాన్ని మోసుకెళ్తున్న స్త్రీని చూశారు. వారు ఆమెను బంధించి, "ఇది ఏమిటి?" అని అడిగారు. ఆ స్త్రీ, "నేను ఒంటెను వధించిన ప్రజలను దాటి వస్తున్నాను. వారు నాకు ఈ భుజాన్ని ఇచ్చారు. వారు ఈ అరణ్యంలో ఉన్నారు." అని సమాధానం ఇచ్చింది. ఆ దొంగలు ఆమెకు ఒంటె కాలు పైభాగం నుండి, అంటే తొడ భాగానికి చెందిన ఒక మాంసం ముక్కను కూడా ఇచ్చారు. మరల ఆమె వారికి "మీరు వారిని చూసినప్పుడు, మీకు పొగను గమనించగలవు" అని చెప్పింది. వారు కూర్చున్న చోట నుండి పొగ లేస్తుంది.

సహచరులు బయలుదేరి, దొంగలు తినడం ముగించిన తర్వాత ఆ బృందాన్ని చేరుకున్నారు. సహచరులు వారిని లొంగిపోవాలని కోరారు. వారందరినీ బంధించారు, మరియు వారిలో ఎవరూ తప్పించుకోలేదు. సహచరులు వారిని కట్టివేసి, వారిని తమ వెనుకాల గుర్రాలపై ఉంచి, మదీనాకు తీసుకువచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రిఘాబా అనే ప్రదేశంలో ఉన్నారు. ఇది మదీనా నుండి మూడు మైళ్ల దూరంలో ఉన్న జుర్ఫ్‌కు ఆనుకొని ఉంది. మొత్తానికి వారు బంధించబడిన వ్యక్తులను తీసుకోని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. హజ్రత్ అనస్ రజి ఇలా వివరించారు. నేను కూడ వారి వెనకాల కొంత మంది పిల్లలతో కలిసి బయలు దేరాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని రిఘాబా లోయలో నీరు ప్రవహించే ప్రదేశంలో ఎదురు పడినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇనుప కడ్డీలను తీసుకురావాలని ఆదేశించారు. వాటిని వేడి చేశారు. ముస్లిం గొర్రెల కాపరులపై వారు అదే క్రూరత్వాన్ని ప్రయోగించినందున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి కళ్ళపై ఈ వేడి కడ్డీలను వేశారు. ఒక కథనం ప్రకారం, వారిని దైవ ప్రవక్త సల్లం ముందు తీసుకువచ్చినప్పుడు, వారి చేతుల్లో ఒకదాన్ని మరియు మరొక పాదాన్ని నరికివేశారు. మరియు వేడి కడ్డీలతో వారి కళ్ళను కాల్చారు. ఆ తరువాత వారిని ఎండలో పడవేయగా వారు చనిపోయారు. వారు నీళ్ళు అడిగారు కాని వారికి నీళ్ళు ఇవ్వలేదు. హజ్రత్ అనస్ రజి ఇలా అన్నారు, "వారిలో ఒకరు తీవ్రమైన దాహంతో, మరియు వేడి కారణంగా నాలుకను చల్లబరచడానికి నాలుకతో నేలను నాకడం నేను చూశాను, చివరికి అలా వారు మరణించారు. వారి గాయాలకు రక్తస్రావం ఆపడానికి చికిత్స చేయబడలేదు, వారికి ఎటువంటి వైద్య చికిత్స కూడా ఇవ్వబడలేదు. ఇస్లాంను స్వీకరించిన తర్వాత వీరే హత్యలు చేశారు, దొంగతనం చేశారు మరియు మతభ్రష్టత్వంను అవలంభించారు మరియు వారు అల్లాహ్, అతని ప్రవక్తతో యుద్ధం చేశారని అని అబూ కిలాబా పేర్కొన్నాడు.

ఇస్లామిక్ శిక్షలకు సంబంధించిన తీర్పు వెల్లడి కావడానికి ముందే ఈ ఉ రానియ్యీన్ సంఘటన జరిగిందని ఇబ్న్ సిరీన్ పేర్కొన్నాడు. ఈ మొత్తం సంఘటన ఈ విధంగా జరిగింది. ముస్లింలు గొప్ప క్రూరత్వానికి పాల్పడినట్లు కనిపిస్తుంది. అయితే, ఇస్లామిక్ నిషేధాలు తరువాత వెల్లడయ్యాయి, ఇది శిక్ష గురించి సూచించిన తీర్పులను స్పష్టం చేసింది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ వచనాన్ని వెల్లడించాడు:

**ఇన్నమా జజాఉల్లజీనా యుహారిబూన ల్లహ వ రసూలహు వయస్ఔన ఫిల్ అర్జి ఫసాదన్ అన్ య్యుఖత్తలూ అవ్ యుసల్లబూ అవ్ తుఖత్తఅ అయిదీహిం వ అర్జులుహుం మ్మిన్ ఖిలాఫిన్ అవ్ యున్ఫౌ మినల్ అర్జి జాలికలహుం ఖిజ్యున్ ఫిద్దునియా వలహుం ఫిల్ ఆఖిరతి అజాబున్ అజీం (మాయిదా:34)**

"అల్లాహ్ కు మరియు ఆయన ప్రవక్తకు వ్యతిరేకంగా యుద్ధం చేసి భూమిలో అల్లకల్లోలం సృష్టించడానికి ప్రయత్నించేవారికి ప్రతిఫలం ఏమిటంటే, వారిని చంపడం లేదా సిలువ వేయడం లేదా వారి చేతులు మరియు కాళ్ళు భిన్న దిశలో నరికివేయడం లేదా వారు భూమి నుండి వెళ్ళగొట్టబడటం. అది వారికి ఇహలోకంలో అవమానం మరియు పరలోకంలో వారికి గొప్ప శిక్ష ఉంటుంది."

ఈ సూక్తి అవతరించిన తరువాత, దైవ ప్రవక్త ఎవరి కళ్ళకు వాతలు పెట్టలేదు. ఎవరి నాలుకలను కోయలేదు, ఎవరి చేతులను మరియు కాళ్ళను నరికివేయడం వంటి కఠినమైన శిక్ష విధించలేదు. ఆ తరువాత, హుజూర్ (స) ఏ సైన్యాన్ని పంపినా వారికి శరీర భాగాలను కోయకూడదని ఆదేశించేవారు. ఆ తరువాత, దైవ ప్రవక్త (స) దానధర్మాలను ప్రోత్సహించారు మరియు శరీర భాగాలను కోసివేయు ఆచారాన్ని నిషేధించారు.

ముహమ్మద్ బిన్ ఉమర్, వాకిది మరియు ఇబ్న్ సాద్ పొలాల నుండి పదిహేను ఒంటెలను దొంగిలించారని వివరించారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, పేజీ. 122, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, పేజీలు. 115-117) (సహీహ్ ముస్లిం, కితాబుల్ -కసామా వల్-ముహరాబిన్, హదీసులు: 3150, వాల్యూమ్. 9, నూర్ ఫౌండేషన్, పేజీ. 13) (ముజామ్-ఉల్-బుల్దాన్, డాక్టర్ గులామ్ జిలానీ బార్క్, పేజీ. 263) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, కరాచి, పేజీ. 87)**

మొత్తానికి శత్రువులు ముస్లింలతో ఇలా వ్యవహరించినారు. కాబట్టి ప్రతీకారంగా వారిని ఇలా శిక్షించడం జరిగింది. వారు ఎలా హత్యలు చేశారో అదే విధముగా శిక్షించబడ్డారు. కాని తరువాత కాలంలో ఇస్లామిక్ చట్టం ప్రకారం, ఏ శత్రువుకు కూడ ఇలాంటి శిక్షలు విధించలేదు. మొత్తానికి ఇది ఆరోపణకు సమాధానం అయినప్పటికీ, ఇంకా వివరణాత్మక సమాధానంను మరియు ఇంత క్రూరమైన శిక్ష ఎందుకు విధించారని ప్రశ్నించే కొంతమంది విమర్శకుల కొన్ని ఆరోపణలకు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో అద్భుతమైన సమాధానం ఇచ్చారు.

వారు రజి ఇలా వ్రాస్తున్నారు: "ఖురైషులు మరియు యూదుల శత్రుత్వపు అగ్ని జ్వాలలతో దేశం మొత్తం రగిలిపోవుచున్నందున ఆ రోజులు ముసల్మానుల కొరకు చాలా ప్రమాదకరమైనవిగా మారాయి. అంతేకాకుండా, వారి కొత్త వ్యూహం ప్రకారం, మదీనాపై వరుసగా దాడి చేయడానికి బదులు, రహస్యముగా ముసల్మానులకు హాని కలిగించాలని వారు నిర్ణయించుకున్నారు. మోసం చేయడం మరియు ద్రోహానికి పాల్పడడం అనాగరిక తెగలలో అంతర్లీనమై ఉన్నందున, వారు ముస్లింలను ఏ విధంగానైనా బాధపెట్టడంలో సిద్ధముగా ఉన్నారు. అందువల్ల, మనం ప్రస్తావించబోయే సంఘటన ఇలాంటి దుర్మార్గపు సంఘటనల గొలుసులో ఒక లింక్ మాత్రమే, ఇది భయంకరమైన రీతిలో ముగిసింది. వివరాలు ఏమిటంటే, హిజ్రి 6వ సం॥ షవ్వాల్ మాసంలో 'ఉక్ల్ మరియు' ఉరైనా తెగల నుండి ఎనిమిది మంది వ్యక్తులు మదీనాకు వచ్చి, ఇస్లాం పట్ల తమ ప్రేమ మరియు అనురాగాన్ని వ్యక్తం చేసిన తర్వాత ముస్లింలుగా మారారు. కొంతకాలం గడిపిన తర్వాత, మదీనా వాతావరణం వారిని తీవ్రంగా ప్రభావితం చేసినందున వారు కడుపు నొప్పితో బాధపడ్డారు. దీనిని ఒక సాకుగా ఉ పయోగించి, వారు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ముందుకు వచ్చి, తమ అనారోగ్యాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము అనాగరిక ప్రజలం మరియు జంతువులతో కలిసి జీవిస్తున్నాము. మేము నగర జీవితానికి అలవాటు పడలేదు కాబట్టి, మేము అనారోగ్యానికి గురయ్యాము.' అని విన్నవించుకున్నారు.అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పందిస్తూ, 'మీరు మదీనాలో అనారోగ్యంతో ఉంటే, మదీనా నుండి బయటకు వెళ్లి మా పశువుల కొట్టంలో ఉండండి (ఆతిథ్య విధిని నెరవేర్చారు మరియు వారిని దయతో చూసుకున్నారు.) మరియు ఒంటెల పాలు మొదలైనవి త్రాగండి, మీరు (అక్కడ నివసించడం ద్వారా) బాగుపడతారు.' అని అన్నారు. మరొక కథనంలో ఇలా గలదు. వారు స్వయంగా ఇలా అడిగారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు మాకు అనుమతి ఇస్తే మేము మదీనాకు బయట ఉన్నటు వంటి మీ పశువుల కొట్టంలో ఉండాలనుకుంటున్నాము " అని అడిగారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారిని అనుమతించారు. ఏదేమైనా, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి కోరుతూ ముస్లింల ఒంటెలు నివసించే పచ్చిక బయళ్లలో నివసించడానికి వెళ్లారు.

"ఈ దుష్టులు ఆ ప్రాంతంలో శిబిరం ఏర్పాటు చేసుకొని, పరిస్థితిని పూర్తిగా నిర్ధారించుకుని, బహిరంగ వాతావరణంలో నివసించి ఒంటెల పాలు తాగి, వారు ఆరోగ్యాన్ని తిరిగి పొందినప్పుడు, ఒక రోజు అకస్మాత్తుగా ఈ ఒంటెల కాపరులపై

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

దాడి చేసి వారిని చంపారు. వారిని చాలా క్రూరంగా చంపారు. మొదట వారు వారిని జంతువులలాగా వధించారు, ఆ తరువాత వారిలో ఇంకా కొంత ప్రాణం మిగిలి ఉన్నదని తెలుసుకొని, పదునైన ఎడారి ముళ్ళతో వారి నాలుకలను కుట్టారు, తద్వారా వారు అరిచినప్పుడు లేదా దాహంతో నాలుక అటు ఇటు కదిలినప్పుడు ఈ ముళ్ళు వారిని ఇంకా బాధకు గురి చేస్తాయి. ఈ దుష్టులు అంతటితో ఆగకుండా వేడి ఇనుప సువ్వలను తీసుకొని సగం చనిపోయిన ముస్లింల కళ్ళలో పొడిచారు. ఈ విధంగా, ఈ అమాయక ముస్లింలు బహిరంగ మైదానంలో గిలగిల కొట్టుకొని చనిపోయారు. వారిలో దైవ ప్రవక్త గారి వ్యక్తిగత సేవకుడు యాసర్ కూడ ఉన్నాడు, అతను దైవ ప్రవక్త (స) ఒంటెలను మేపడానికి నియమించబడ్డాడు.

ఈ దుష్టులు ముస్లింలను చిత్రహింసలకు గురిచేసి చంపిన తరువాత, వారు ఒంటెలన్నింటినీ ఏకం చేసి తీసుకెళ్లారు. వారిలో దైవికముగా ప్రాణాలతో బయటపడిన ఒక కాపరి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకొని జరిగిన సంఘటనను తెలియజేశాడు. ప్రవక్త (స) వెంటనే ఇరవై మంది సహచరుల బృందాన్ని సిద్ధం చేసి ఆ దుష్టులను వెంబడించడానికి పంపారు. ఆ దుష్టులు అప్పటికే కొంత దూరం ప్రయాణించినప్పటికి, దేవుని దయతో, ముస్లింలు వారిని త్వరగా వెంబడించి పట్టుకోగలిగారు. ముస్లింలు వారిని తాళ్లతో కట్టి తిరిగి తీసుకువచ్చారు. అప్పటి వరకు, అలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తితో ఏమి చేయాలో ప్రవక్త (స)కు ఎటువంటి ఆదేశాలు వెల్లడి కాలేదు. అందువల్ల, ఇస్లాంలో కొత్త ఆదేశం వెల్లడి అయ్యే వరకు, మోషే చట్టం ప్రకారం గ్రంథ ప్రజల విధానాన్ని అనుసరించాలనే పాత ఆచారం ప్రకారం, ఈ దుష్టులు ముస్లిం కాపరులతో ప్రవర్తించినట్లే, వారితో కూడా ప్రతీకారం తీర్చుకోవాలని మరియు సమాన ప్రతీకారం తీర్చుకోవాలని ప్రవక్త (స) ఆదేశించారు. (ఇది మోషే బోధన మరియు కొత్త ఆదేశం వెల్లడి అయ్యే వరకు ఇది అమలు చేయబడింది.) ఏదేమైనా, ఇతరులకు ఒక గుణపాఠంగా ఉపయోగపడటానికి ఇలా శిక్షించడం జరిగింది. మొత్తానికి దాదాపు అదే పద్దతిలో ఈదుష్టులను మదీనా నుండి బయటికి తీసుకవెళ్ళి ఒయిక బహిరంగ మైదానంలో వారిని హతమార్చినారు. కాని దేవుడు ఇస్లాం కొరకు మరొక శిక్షను నిర్ధారించాడు. కాబట్టి ఇలాంటి ప్రతీకార శిక్షలు మరియు సమాన శిక్షలను విధించే సమయంలో ఎలాంటి వికృతీకరణ చేయకూడదని నిషేధించ బడింది. మరో మాటలో చెప్పాలంటే, నేరస్థుడి శరీరాన్ని ఏ విధంగానైనా వికృతీకరించడం లేదా ప్రతీకార పద్ధతిలో శరీర భాగాలను ముక్కలుగా నరికివేయడం నిషేధించబడింది.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఈ ఘటనను గురించి ఇంకా ఇలా వ్రాస్తున్నారు: "దీని గురించి మనం విస్తృతంగా వ్రాయవలసిన అవసరం లేదు, ఎందుకంటే ఇక్కడ దౌర్జన్యం అనేది ముందుగా అవిశ్వాసులు చేశారు. వారు ఎలాంటి సరైన కారణం లేకుండా కేవలం ఇస్లాం పట్ల గల ద్వేషం వలన అమాయక ముసల్మానులను ఇంతటి క్రూరమైన మరియు అనాగరికమైన పద్ధతిలో హత్య చేసినారు. కావున కేవలం ప్రతీకారం మరియు సమానత్వం కొరకే వారిని కూడ అలా శిక్షించడం జరిగింది. అనగా కేవలం ప్రతీకారం తీర్చుకోవడానికే శత్రువులను అలా శిక్షించడం జరిగింది. పరిస్థితులు కూడ అలాగే ఉన్నాయి. అనగా, ఒకవైపు దేశం మొత్తం ఇస్లాంకు వ్యతిరేకముగా శత్రుత్వపు జ్వాలాలు రాజేసుకుంటున్నాయి. మరోవైపు మూసా (అ) చట్టం ప్రకారమే వారిని శిక్షించడం జరిగింది. అయినా కూడ ఇస్లాం అలాంటి చట్టాన్ని తరువాత కాలంలో సమర్థించలేదు . భవిష్యత్తులో అలాంటి శిక్షలను నిషేధించింది. అటువంటి పరిస్థితులలో, ఏ సహేతుకమైన వ్యక్తి కూడా అభ్యంతరం చెప్పలేడు. ఈ సందర్భంలో గుర్తుంచు కోవలసిన మరొక విషయమేమనగా, ఈ వ్యక్తులు మొదటి నుండి చెడు ఉద్దేశాలతోనే మదీనాకు వచ్చేవారు. ఇంకా, ముస్లింల మధ్యలో నివసిస్తూ ముస్లింలను గాయపర చాలని వారి తెగలు వారికి శిక్షణ ఇచ్చాయి. అంతేగాకా దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పట్ల కూడ చెడు ఉద్దేశాన్ని కలిగి ఉండే అవకాశం కూడ అధికముగా ఉండవచ్చును. కాని మదీనాలో ఉన్నప్పుడు వారికి ఆ అవకాశం లంభించనందున, వారు నగరం బయట ఇలాంటి కుట్రకు పాల్పడ్డారు.

ముస్లిం కాపరులతో వారు వ్యవహరించిన విధానంను కేవలం దొంగలు మరియు బందిపోట్ల వలే వ్యవహరించలేదని, వారు పూర్తిగా ఆవేశంతో రగిలిపోతూ చేసిన హత్యలనే వాస్తవాన్ని కూడ అంచనా వేయవచ్చు. వారు మొదట స్వచ్ఛమైన హృదయంతో ముస్లింలుగా మారి, తరువాత, ఒంటెలను చూసిన తర్వాత, వారి ఉద్దేశాలు దారుణంగా మారిపోయి ఉంటే, అటువంటి సందర్భంలో, వారు ఈ ఒంటెలను తీసుకొని పారిపోయి ఉండాలి. ఒకవేళ ఏ కాపరి అయినా అడ్డంకిగా మారితే, గరిష్టంగా వారు అతన్ని చంపి వెళ్లిపోయి ఉండాలి. కాని వారు ముస్లిం కాపరిని చంపిన విధానం, మరియు తమను తాము ప్రమాదంలో పడేసుకొని చాలా సమయం వరకు వారి ప్రాణాలు తీస్తునే ఉన్నారు. " అక్కడ కొంత సమయం వేచి ఉన్నారు. " వారిని చిత్రహింసలకు గురి చేసి చంపారు. దీన్ని చూసినచో ఈ హత్య యాదృచ్ఛికగా లేదా దురాశ ఫలితంగా జరగలేదని, కేవలం చాలా కాలం నుండి గుండెలలో రగులుతున్న ఆవేశంతో, తమ ఆగ్రహాన్ని తీర్చుకోవడం కోసం చేసిన హత్యలని ఎంతో స్పష్టంగా అర్థమవుతుంది. వారి కౄరమైన హత్యలకు ప్రతీకారంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి విధించిన శిక్ష మాత్రమే. అది కూడ ఇస్లామిక్ బోధనలు వెల్లడి కావడానికి ముందు ఉన్న మోషే చట్టం ప్రకారం, ప్రతీకారం మరియు సమానమైన ప్రతీకారం మాత్రమే. అయితే, కొంతకాలం తర్వాత, ఇస్లామిక్ నిషేధాలు వెల్లడయ్యాయి మరియు అలాంటి శిక్ష చట్టవిరుద్ధమని ప్రకటించబడింది, ఇది ప్రతీకార చర్యగా కూడా ప్రకటించబడింది. అందుకని, బుఖారీ పదాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **అన్నన్నబియ్య సల్లల్లాహు అలైహి వసల్లమ బఅద జాలిక కాన యహుస్సు అల స్సదఖతి వ యన్‌హా అనిల్ ముస్‌లతి** అనగా ""ఈ ఘటన తర్వాత, దైవ ప్రవక్త (స) గొప్పతనం మరియు దాతృత్వాన్ని నొక్కిచెప్పారు మరియు అన్ని పరిస్థితులలో శత్రువుల శరీరాన్ని ఛిద్రం చేయడాన్ని నిషేధించారు."

ముయిర్ సహా వివిధ పాశ్చాత్య పరిశోధనా పండితులు ఈ హంతకులను, దోపిడీదారులను చంపిన విధానం క్రూరంగా మరియు అనాగరికంగా ఉందని (వారి అలవాటు ప్రకారం) అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే, ఈ సందర్భంలో అన్ని వాస్తవాలను విశ్లేషించినట్లయితే, ఇస్లాం యొక్క ముఖ చిత్రం ఎలాంటి కళంకం లేకుండా ఉంది. వాస్తవానికి, ఇది ఇస్లాం నిర్ణయం కాదు, మోషే నిర్ణయం, క్రైస్తవ ఏసుక్రీస్తు ఈ చట్టాన్ని రద్దు చేయలేదు, పైగా దానిని సమర్థించి, కొనసాగించాడు. బహుశా మన ప్రత్యర్థులు ఏసుక్రీస్తు చెప్పిన మాటలను దృష్టిలో ఉంచుకుని ఉండవచ్చు: అనగా ""ఎవరైనా మీ కుడి చెంపపై కొడితే, మీరు మీ ఎడమ చెంపను కూడా అతనికి చూపించండి. మరియు ఎవరైనా మీ చొక్కాను తీసుకోవాలనుకుంటే, అతనికి మీరు మీ అంగీని కూడా ఇవ్వండి. మరియు ఎవరైనా మిమ్మల్ని ఒక మైలు వెళ్ళమని బలవంతం చేస్తే, అతనితో రెండు మైళ్ళు వెళ్ళండి.'"అలా అయితే, నిజంగా, మా వ్యతిరేకుల కు ఈ ఆరోపణను లేవనెత్తే హక్కు ఉంది, కానీ ప్రశ్న ఏమిటంటే, ఏ వివేక వంతుడైనా ఈ బోధనను ఆచరణాత్మక యోగ్యమైనదని భావిస్తాడా?. ఇంకా, గత 1,950 సంవత్సరాలలో, " నేటికి 2000ల సంవత్సరాలకు పైగా గడిచిపోయాయి. " ఏ క్రైస్తవ పురుషుడు, స్త్రీ, క్రైస్తవ సమాజం లేదా ప్రభుత్వం అయినా ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకుంటుందా?. వేదికలపై నిలబడి ప్రసంగాలలో ప్రబోధించడానికి నిస్సందేహంగా ఈ బోధన అద్భుతమైనదని చెప్పవచ్చును. కాని ఆచరణాత్మక జీవితంలో, ఈ బోధనకు ఎటువంటి ప్రాముఖ్యత లేదు, లేదా హేతుబద్ధమైన వ్యక్తి ఇందుకు అనుగుణముగా నడుచుకోవడానికి సిద్ధంగా ఉండడు. కాబట్టి, అటువంటి సందర్భంలో, ఈ రకమైన భావోద్వేగ నమూనాలను తన ముందు ఉంచుకుని, ముస్లింలను ఆరోపణకు గురిచేయడం అంటే స్వయముగా తమ అజ్ఞానాన్ని వ్యక్తపర్చుకోవడమే అవుతుంది. వాస్తవానికి, మోషే ధర్మశాస్త్రాన్ని చూడండి, అతను యేసులా కాకుండా ఒక గొప్ప చట్టపాలకుడిగా ఉన్నాడు. వారు చట్టం యొక్క సారాంశాన్ని అర్థం చేసుకున్నారా? లేదా క్రైస్తవుల నోటి మాటలను అర్థం చేసుకున్నారా? తెలుస్తుంది. అలా కాకుండా క్రైస్తవుల ఆచరణాత్మక నడవడిక దృష్ట్యా పరిస్థితులను పరిక్షించి చూసినచో ఆచరణాత్మకంగా, ఏ మతం కూడ ఇస్లాంతో పోటి పడలేదనే నిజం స్పష్టమవుతుంది. ఎందుకంటే అది చెప్పినట్లుగానే చేస్తుంది. దీనికి ద్వంద్వ ప్రమాణాలు లేవు మరియు దాని వాదనలు మరియు చర్యలు రెండూ చాలా ఉన్నతమైనవి, ఏ వివేక వంతుడైన మరియు పక్షపాత రహిత వ్యక్తిఅయినా ఇందుకు ఎలాంటి అభ్యంతరం చెప్పలేడు. పైగా ఈ విషయంలో వారు ఇస్లాంను ప్రశంసించడానికే మొగ్గు చూపుతారు, ఎందుకంటే మోషే ధర్మశాస్త్రం వలె, ఇది అన్ని పరిస్థితులలోనూ ప్రతీకారం తీర్చుకోవాలని మరియు పరిస్థితులను పట్టించుకోకుండా విచక్షణారహితంగా వ్యవహరించాలని ఆదేశించదు. అంతేగాకుండా ఒక నేరస్థుడు నేరం చేసినా కూడ క్రైస్తవ ధర్మం వలే ఎట్టి పరిస్థితులలో కూడ శిక్ష విధించకూడదని, పైగా అతని నేర ఉద్దేశానికి తన వంతుగా సహయాన్ని అందిస్తూ అతనిలో నేర ఉద్దేశాలను ఇంకా దృఢపర్చాలని బోధించదు. " నేరస్థున్ని శిక్షించకుండా " నిజానికి ఇస్లాం ఈ రెండు విపరీతాలను విడిచిపెట్టి, ప్రపంచంలోని నిజమైన శాంతికి ఆధారమైన మితవాద బోధనను అందజేస్తుంది. ఆ బోధనయే **వజజాఉ సయ్యిఅతి సయ్యిఅతున్ మిస్‌లుహా ఫమన్ అఫా వ అస్‌లహ ఫ అజ్‌రుహూ అలల్లాహి** (అష్షురా:41)

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)*

అనగా "'ప్రతి చెడుకు శిక్ష ఆయా పరిస్థితులకు అనుగుణముగా, అట్టి తీవ్రతకు అనుగుణముగానే ఉండాలి అయితే, క్షమాపణ లేదా సానుభూతి వలన సంస్కరణ సంభావ్యత ఉన్నట్లయితే, క్షమాపణ మరియు సానుభూతి ఉత్తమమైన చర్య. అలాంటి వ్యక్తి అల్లాహ్ నుండి అద్భుతమైన ప్రతిఫలానికి అర్హుడు."

"ఇది ఈ విషయంలో ఇస్లాం అందించిన బోధన మరియు ఇది మానవ అవసరాల యొక్క అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న సాటిలేని బోధన. దీనిని ఏ వివేకవంతుడు కూడా కాదనలేడు. అంతేకాకుండా, శిక్ష విషయంలో కూడా, తగిన హద్దులు దాటకూడదని పరిమితిని విధించింది మరియు అనాగరికమైన వైకల్య చర్యలను ఇది పూర్తిగా ఖండించింది. దీనితో పోలిస్తే, యేసుక్రీస్తు 'ఆదర్శప్రాయమైన బోధన' ఉన్నప్పటికీ, క్రైస్తవులు తమ శత్రువుల పట్ల చూపించిన వాస్తవ ప్రవర్తన మరియు యుద్ధాల సమయంలో వారు చేసిన దురాగతాలు చరిత్రలో ఒక తెరిచిన పేజీ, వీటిని పునరావృతం చేయడం ఇక్కడ అవసరం లేదు. "

**(సిరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజీలు 744-747)**

వారు చేయని దూరగతం ఉండదు.

ఇప్పుడు నేను మరొక యుద్ధంను ప్రస్తావిస్తాను, దీనిని ధీ ఖర్ద్ యుద్ధం అని పిలుస్తారు. ఇది ఎప్పుడు జరిగిందనే దానిపై చరిత్రకారులు మరియు హదీసు పండితులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. హదీసు పండితులు హుదైబియా ఒప్పందం తర్వాత మరియు ఖైబర్ యుద్ధానికి ముందు, ధు అల్-ఖదా 6 హిజ్రి మరియు ముహర్రం 7 హిజ్రి మధ్య జరిగిందని అభిప్రాయపడ్డారు. అయితే చరిత్రకారులు బనూ లిహ్యాన్ యుద్ధం తర్వాత, అంటే జుమాదిఉల్-ఉలా 6 హిజ్రిలో జరిగిన యుద్ధం అని నమ్ముతారు. ఇమామ్ బుఖారీ మరియు ఇమామ్ ముస్లిం ప్రకారం, ధీ ఖర్ద్ యుద్ధం ఖైబర్ యుద్ధానికి మూడు రోజుల ముందు జరిగింది. ఇంకా, ఇది హుదైబియా ఒప్పందం తర్వాత మరియు ఖైబర్ యుద్ధానికి ముందు జరిగిందని వారు పేర్కొన్నారు. ఇమామ్ అహ్మద్ మరియు ఇమామ్ ముస్లిం చెప్పిన అయాస్ బిన్ సలామా కథనంను ఆధారం చేసుకున్నారు. ఈ యుద్ధదం ఖైబర్ యుద్ధానికి మూడు రోజుల ముందు జరిగిందనే వాస్తవాన్ని బలపరుస్తుందని అల్లామా ఇబ్న్ హజర్-అస్కలానీ రాశారు. కథనంలో, హజ్రత్ సలామా బిన్ అక్వా రజి మొదట హుదైబియా ఒప్పందాన్ని, తరువాత ధీ ఖార్ద్ సంఘటనను ప్రస్తావించారు. చివరికి, వారు ఆ తర్వాత మదీనాకు తిరిగి వచ్చారని, ఖైబర్ వైపు బయలుదేరే ముందు మూడు రోజులు మదీనాలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా, చరిత్రకారులు అల్లామా ఇబ్న్ ఇషాక్ మరియు ఇబ్న్ సాద్ ధీ ఖార్ద్ యుద్ధం హుదైబియా ఒప్పందానికి ముందు 6 హిజ్రిలో జరిగిందని పేర్కొన్నారు.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 106) (సీరతున్నబవియ్య ఇబ్న్ కథిర్, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 365 మరియు 375) (షరా జుర్కానీ అల్-మవాహిబ్ అల్-లదున్నియ్యా, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 109)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి దీని గురించి విస్తృతమైన వివరాలను వ్రాయలేదు. అయితే, తన పుస్తకం యొక్క చివరి భాగంలో ఆయన శీర్షికలు రాసిన చోట, ముహర్రం 7 హిజ్రిలో ఖైబర్ యుద్ధానికి ముందు ధీ ఖార్ద్ యాత్ర జరిగిందని ఆయన పేర్కొన్నారు. **(సిరాత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజీ 837)**

ధి ఖార్ద్ యుద్ధంను ఘబా యుద్ధం అని కూడా పిలుస్తారు ఎందుకంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒంటెలు అక్కడ మేసేవి. ఘబా మదీనా నుండి సిరియా దిశలో నాలుగు మైళ్ల దూరంలో ఉహుద్ పర్వతం వెనుక ఉన్న ఒక పొలం. ఉయైనా బిన్ హిస్న్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒంటెలపై దాడి చేసి దొంగిలించిన తర్వాత ధి ఖార్ద్ వరకు ఆయనను వెంబడించినందున దీనిని ధి ఖార్ద్ యాత్ర అని పిలుస్తారు. ధి ఖార్ద్ అనేది మదీనా నుండి దాదాపు 12 మైళ్ల దూరంలో ఉన్న ఒక నీటి బుగ్గ. **(షరా జుర్కానీ అల్-మవాహిబ్ అల్-లదున్నియ్య, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరుట్, పేజీ. 109) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీలు. 56 మరియు 217)**

దీని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్ద 20 ఆడ ఒంటెలు మరియు కొన్ని ఇతర ఒంటెలు ఉన్నాయి, అవి మదీనా నుండి ఖైబర్ దిశలో బైదా పొలాలలో మరియు బైదా నుండి ఎదురుగా ఉన్న పర్వతానికి మేసేవి. ఆ ప్రదేశంలో ఒక సంవత్సరం కరువు వచ్చింది, కాబట్టి వాటిని ఘబా వైపు తీసుకువచ్చారు. మగ్రిబ్ తర్వాత ప్రతిరోజూ ఒక కాపరి వాటిని పాలు పితికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తిరిగి తీసుకువచ్చేవాడు. **(సుబులుల్-హుదా వర్రిషాద్ వాల్యూం. 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజి. 95) (సిరత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూం. 7, దార్-ఉల్-ఇస్లాం, రియాద్, పేజీ. 463)**

ఉయైనా బిన్ హిస్న్ ఫజారి, ఘత్ఫాన్ తెగకు చెందిన 40 మంది గుర్రాల సైనికులతో కలిసి వారిపై దాడి చేసి ఒంటెలను దొంగిలించారు.

ఒక కథనం ప్రకారం, వారి నాయకుడు ఉయైనా కుమారుడు అబ్దుర్ రెహమాన్, ఉయైనా వారికి మద్దతుగా మరింత వెనుక ఉన్న ప్రదేశంలో ఉన్నాడు. దాడి సమయంలో, శత్రువులు ఒంటెల కాపరి అయిన అబూ దర్ర్ కుమారుడిని చంపి, అబూ దర్ర్ భార్య లైలాను బందీగా తీసుకున్నారు. అబూ దర్ర్ కుమారుడి భార్య కూడా అక్కడ ఉన్నప్పటికీ, ఆమె తనను తాను శత్రువు నుండి రక్షించుకోగలిగింది.

**(షరా జుర్కానీ అల్-మవాహిబ్ అల్-లదున్నియ్య, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీలు. 111-112) (సుబుల్ అల్-హుదా వా అల్-రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీలు. 95)**

ఉయైనా బిన్ హిస్న్ ఎవరు? అహజాబ్ యుద్ధం సందర్భంగా అతను బాను ఫజారా తెగకు అధిపతి అని అతనికి సంబంధించి నమోదు చేయబడింది. అహజాబ్ యుద్ధంలో, శత్రువుల మూడు బెటాలియన్లు మదీనాపై భయంకరమైన దాడిని ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో బాను ఖురైజాతో చేరినప్పుడు, ఉయైనా ఆ బెటాలియన్లలో ఒకదానికి కమాండర్గా ఉన్నాడు.

**(హజ్రత్ సయ్యద్నా అబూ బకర్ సిద్దిఖ్రా, ముహమ్మద్ హుస్సేన్ హైకల్, బుక్ కార్నర్ షోరూమ్, పేజీ. 139)**

మక్కా విజయం తర్వాత, ఉయైనా బిన్ హిస్న్ ఇస్లాంను స్వీకరించాడు. ఒక కథనం ప్రకారం, మక్కా విజయానికి ముందే ఉయైనా ఇస్లాంను స్వీకరించాడు మరియు మక్కా విజయంలో కూడా పాల్గొన్నాడు. అతను హునైన్ మరియు తైఫ్ యుద్ధాలలో కూడా పాల్గొన్నాడు. బాను తమీమ్ తెగను శిక్షించడానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని 50 మంది గుర్రాలతో పంపాడు. అతనితో పాటు ముహాజిర్ లేదా అన్సార్ సహచరులు లేరు. ఈ దండయాత్రకు కారణం, బాను తమీమ్ తెగ వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జకాత్ సేకరించేవారిని జకాత్ తీసుకోకుండా నిరోధించేవారు. తరువాత, హజ్రత్ అబూ బకర్ సిద్దిఖ్ రజి కాలంలో, ఉయైనా కూడా మతభ్రష్టత్వానికి గురయ్యాడు మరియు అతను ప్రవక్త హోదాను ప్రకటించిన తులైహాతో చేరాడు. మొదట అతను ముస్లిం అయ్యాడు, కానీ తరువాత మతభ్రష్టుడు అయ్యాడు మరియు తులైహా బైఅత్ చేశాడు. తరువాత అతన్ని హజ్రత్ అబూ బకర్ సిద్దిఖ్ రజికు బందీగా తీసుకెళ్లాడు మరియు అతను అతనికి ఒక అనుగ్రహం ఇచ్చి విడుదల చేశాడు. అందువల్ల అతను ఇస్లాంను తిరిగి అంగీకరించాడు.

**(సిరతుల్-హలబియా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 376) (అల్-ఇసాబా ఫి తమీజ్ అల్-సహబా, వాల్యూమ్. 4, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 639) (జియా-ఉన్-నబి, వాల్యూమ్. 4, జియా-ఉల్-ఖురాన్ పబ్లికేషన్స్ లాహోర్, పేజీలు. 566-567)**

అతని విశ్వాసం యొక్క ప్రమాణం ఇక్కడ మరియు అక్కడ ఊగిసలాడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ అబూ దర్ర్ గఫారి రజిను ఘబాకు వెళ్లకుండా నిరోధించారని ఒక కథనంలో ప్రస్తావించబడింది, కానీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హెచ్చరిక ఉన్నప్పటికీ, హజ్రత్ అబూ దర్ర్ గఫారి రజి ఘబాకు వెళ్లారని ఒక కథనంలో ప్రస్తావించబడింది. ఉయైనా దాడికి ముందు, హజ్రత్ అబూ దర్ర్ తన ఒంటెల మేత స్థలాలకు వెళ్లడానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి కోరినట్లు దీని వివరాలు నమోదు చేయబడ్డాయి. "శత్రువులు ఆ దిశ నుండి మీపై దాడి చేస్తారేమోనని నేను భయపడుతున్నాను, ఎందుకంటే మేము ఉయైనా మరియు అతని మిత్రుల నుండి సురక్షితంగా లేము, మరియు ఈ ప్రదేశం కూడా ఆ దిశలోనే ఉంది" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జవాబిచ్చారు. హజ్రత్ అబూ దర్రా పట్టుబట్టారు, కానీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "వారు మీ కొడుకును చంపి, మీ భార్యను బందీగా తీసుకువెళతారని నేను భయపడుతున్నాను, మరియు మీరు మీ చేతిలో ఒక కర్ర మాత్రమే తీసుకుని తిరిగి వస్తారు" అని అన్నారు. హజ్రత్ అబూ దర్రా ఇలా అన్నారు, "నా విషయంలో దైవ ప్రవక్త సల్లం నా పట్ల భయపడుతున్నానని చెప్పడం ఎంత విచిత్రం, నేను పట్టుబడుతున్నాను. మరియు దేవుని ప్రమాణం! దైవ ప్రవక్త సల్లం చెప్పినట్లుగానే అది జరిగింది. దైవ ప్రవక్త సల్లం ఒంటెలను ఇప్పటికే మేత మైదానానికి తీసుకువచ్చినప్పుడు నేను ఇంట్లో ఉన్నాను. వాటికి తాగడానికి (అంటే, వాటికి నీరు మరియు ఆహారం మొదలైనవి) ఏర్పాటు చేయబడ్డాయి మరియు వాటికి పాలు పితికారు. అప్పుడు మేము నిద్రపోయాము, మరియు రాత్రి సమయంలో, ఉయైనా 40 మంది గుర్రాల సైనికులతో మాపై దాడి చేశాడు. వారు ఆగి పిలిచారు. కాబట్టి నా కొడుకు బయటకు వెళ్ళాడు, వారు అతన్ని చంపారు."

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూం. 5, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరూట్, పేజి. 95)**

దీనికి సంబంధించి, సలామా బిన్ అక్వా శత్రువును వెంబడించడానికి బయలుదేరిన ప్రస్తావన ఉంది. బుఖారీలో సలామా బిన్ అక్వా ఇలా వివరించినట్లు ప్రస్తావించబడింది: "ఒకసారి, నేను ఫజర్ నమాజు యొక్క మొదటి అధాన్కు ముందు బయలుదేరాను. అల్లాహ్ ప్రవక్తా (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒంటెలు ధీ ఖార్ద్ అనే ప్రదేశంలో మేసేవి. (రబా అనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సేవకుడు కూడా హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం తోడుగా ఉన్నాడు. అతను ఇలా కొనసాగిస్తున్నాడు) అబ్దుర్-రెహ్మాన్ బిన్ ఔఫ్ సేవకుడు నన్ను కలుసుకుని, 'అల్లాహ్ ప్రవక్తా (సల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క ఒంటెలను బలవంతంగా తీసుకెళ్లారు' అని అన్నాడు. నేను, 'వాటిని ఎవరు తీసుకెళ్లారు?' అని అడిగాను. అతను, 'ఘత్ఫాన్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 10 - JUL 2025, Issue No - 28.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ప్రజలు' అని జవాబిచ్చాడు. (అప్పుడు హజ్రత్ సలామా రజి ఇలా అన్నాడు) నేను మదీనా ప్రజలకు మూడుసార్లు బిగ్గరగా కేకలు వేసి, 'ఓ సబాహా!' అని అడిగాను (ఇవి ప్రమాద సమయంలో వ్యక్తీకరించబడిన మాటలు. అతను ఇలా కొనసాగిస్తున్నాడు) నేను మదీనా ప్రజలకు నా మాట వినేలా చేశాను. (వారు అక్కడికి చేరుకునేలా అతను బిగ్గరగా అరిచాడు. అతని స్వరం చాలా బిగ్గరగా ఉంది. తరువాత అతను రబాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కు తెలియజేయడానికి పంపాడు మరియు తరువాత ఇలా అన్నాడు) తరువాత, నేను ముందుకు దూసుకెళ్లి దొంగలు ఒంటెలకు నీళ్లు పెడుతున్నప్పుడు వారిని పట్టుకున్నాను. నేను మంచి విలుకాడిని కాబట్టి వారిపై బాణాలు విసరడం మొదలుపెట్టాను మరియు 'నేను అల్-అక్వా కుమారుడిని' అని చెప్పాను, మరియు ఈ రోజు దుష్టులు నశించిపోతారు. (అతను వారిని ఎదుర్కోవడానికి ఒంటరిగా వెళ్ళాడు.) నేను అలా చెబుతూనే ఉన్నాను. నేను చెట్లపై ఉన్నప్పుడు, నేను వారిపై బాణాలు వేసేవాడిని, మరియు ఇరుకైన లోయలు వచ్చినప్పుడు, నేను పర్వతం ఎక్కి వారిపై రాళ్ళు విసురుతూ, వారి నుండి అన్ని ఆడ ఒంటెలను తిరిగి పొందగలిగాను".

సహి ముస్లింలో, ఈ క్రింది మాటలు నమోదు చేయబడ్డాయి, "నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలన్నింటిని సేకరించేవారు వారిని వెంబడించడం వదిలివేయలేదు. వారు కూడ పారిపోతున్నప్పుడు వారి భారాన్ని తగ్గించడానికి పడవేసిన 30 దుప్పట్లను సేకరించాను. వారు విసిరిన ప్రతి వస్తువుపై నేను రాయితో గుర్తు పెట్టేవాడిని. తద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు గుర్తించి నా వెనకాల వస్తారు అని భావించాను. ఆ తరువాత నేను వారిని వెంబడించడం కొనసాగించాను మరియు వారిపై బాణాలు వేస్తూనే ఉన్నాను. అతను ఒంటరిగా వారితో పోరాడినాడు."

**(సహీహ్ బుఖారీ, కితాబ్-ఉల్-మఘాజీ, హదీత్ 4194) (సహీహ్ ముస్లిం, కితాబ్-ఉల్-మఘాజీ, హదీత్ 3358, వాల్యూమ్. 9, నూర్ ఫౌండేషన్, పేజీలు. 227-228 మరియు 233 అధస్సూచి) (సుబుల్ అల్-హుదా వా అల్-రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీలు. 96-97) (ఘజ్వాత్ వా సిరాయా, అల్లామా ముహమ్మద్ అజార్ ఫరీద్ షా, ఫరీదియా పబ్లిషర్స్ సాహివాల్, పేజీలు. 305-306)**

చారిత్రక వృత్తాంతాల ప్రకారం మరియు హదీస్ యొక్క ఇతర కథనాల వ్యాఖ్యానాల ప్రకారం, అన్ని ఒంటెలను తిరిగి పొందలేదని పేర్కొనబడింది. కొన్ని ఒంటెలను శత్రువులు విజయవంతంగా తీసుకెళ్లారు.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూం. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజి. 107)**

మరోవైపు, ఈ సంఘటన యొక్క వార్త దైవ ప్రవక్త (స)కి తెలియగానే, మదీనాలో ప్రమాద సమయాన్ని ప్రకటిస్తూ ఒక ప్రకటన వెలువడింది. ఒక కాల్ పెరిగింది: **యా ఖైయిలల్లాహిర్కబీ.** అనగా "ఓ అల్లాహ్ యొక్క గుర్రపు సైనికులారా, ముందుకు వెళ్లండి". వెంటనే, దైవ ప్రవక్త చుట్టూ గుర్రపు సైనికులు గుమిగూడారు. హజ్రత్ మిక్దాద్ రజి మొదట వచ్చారు, తరువాత హజ్రత్ 'అబాద్ బిన్ బిష్రా, సాద్ బిన్ జైద్, ఉసేద్ బిన్ హుదైర్, ఒకాషా, ముహ్రిజ్ బిన్ నజ్లా, అబూ కతాదా మరియు అబూ అయ్యాష్ వచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ సాద్ బిన్ జైద్ రజిను సైన్యాధిపతిగా నియమించి, "శత్రువును వెంబడించడానికి బయలుదేరు, నేను మీతో ఇతరులతో చేరతాను" అని ఆదేశించాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు సాగమని, తరువాత తనతో చేరుతారని చెప్పారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఐదు వందల మంది సహచరులతో ముందుకు సాగారు – కొన్ని కథనాలు ఆ సంఖ్యను ఏడు వందల మందిగా పేర్కొన్నాయి. హుజూర్ (స) హజ్రత్ ఇబ్నే ఉమ్ మక్తూమ్ రజిను మదీనాలో తన ప్రతినిధిగా నియమించారు మరియు నగరాన్ని రక్షించడానికి హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజికు మూడు వందల మంది సహచరులను అప్పగించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ మిక్దాద్ బిన్ అస్వద్ రజి ఈటెకు ఒక జెండాను కట్టారు.

**(షరా జుర్కానీ అల్-మవాహిబ్ అల్-లదున్నియ్య, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 113) (సుబుల్ అల్-హుదా వా అల్-రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీలు. 96-97)**

ఈ యుద్ధంలోని ఒక సంఘటన ఈ క్రింది విధంగా ప్రస్తావించబడింది: పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అడిగారని ఇబ్నే ఇషాక్ వివరిస్తున్నారు, "ఓ అబూ అయ్యాష్, శత్రువును వెంబడించడానికి నీ గుర్రాన్ని నీకంటే మంచి గుర్రపు స్వారీ చేసే వ్యక్తికి ఎందుకు ఇవ్వకూడదు?" హజ్రత్ అబూ అయ్యాష్ రజి ఇలా జవాబిచ్చారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, నేను ఉత్తమ గుర్రపు స్వారీని." ఆయన ఇలా అన్నారు, "ఇది చెప్పిన తర్వాత, నేను నా గుర్రాన్ని ముందుకు తోసాను కానీ అది నన్ను కేవలం యాభై గజాల తర్వాత నేలపై పడేసింది. నేను అత్యంత అనుభవజ్ఞుడైన గుర్రపు స్వారీని అని చెప్పినప్పుడు, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గుర్రాన్ని మరింత అనుభవజ్ఞుడైన గుర్రానికి ఇవ్వమని చెబుతున్నారని నేను ఆశ్చర్యపోయాను." అప్పుడు ప్రవక్త తన గుర్రాన్ని హజ్రత్ ముఆద్ బిన్ మయిూస్ రజికు ఇచ్చాడు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూం. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీలు. 97-98)**

శత్రువును వెంబడిస్తున్న హజ్రత్ సలామ రజి, రోజు గడిచేకొద్దీ, శత్రువు నాయకుడు 'ఉయైనా' తన మనుషులకు సహాయం చేయడానికి వచ్చాడని వివరిస్తున్నాడు. అనగా 'ఉయైనా స్వయంగా అక్కడే ఉన్నాడు మరియు ఇరుకైన పర్వత మార్గంలో ఉన్నాడు' అని చూపిస్తుంది. అతను ఇలా అంటాడు, "నేను ఒక కొండ ఎక్కాను, మరియు 'ఉయైనా తన సహచరులను, 'ఇది ఎవరు?' అని అడిగాడు. వారు, 'ఉదయం నుండి మమ్మల్ని వెంబడిస్తూ, మాపై బాణాలు వేస్తూ, దొంగిలించబడిన జంతువులను తిరిగి తీసుకుంటున్నవాడు ఇతడే. అతను మా వస్తువులన్నింటినీ తీసుకున్నాడు' అని సమాధానం ఇచ్చారు. '''ఉయైనా, 'ఇతరులు తనను అనుసరిస్తున్నారని అతనికి ఖచ్చితంగా తెలియకపోతే, అతను ఈలోగా మిమ్మల్ని ఒంటరిగా వదిలివేసేవాడు' అని వ్యాఖ్యానించాడు. అతను తెలివైనవాడు మరియు మరొక సైన్యం దారిలో ఉందని వారికి చెప్పాడు. అతను తన సహచరులతో, 'మీలో కొంతమంది అతని వద్దకు వెళ్లాలి' అని అన్నాడు. అందువల్ల వారిలో నలుగురు నా దగ్గరకు వచ్చి కొండ ఎక్కారు. వారు నన్ను తెలుసుకున్నారా అని నేను వారిని అడిగాను, దానికి వారు, 'మీరు ఎవరు?' అని అడిగాడు. అందుకు ఇబ్నే అక్వా అని నేను బదులిచ్చాను. దైవ ప్రవక్తను గౌరవించినవాని సాక్షిగా, మీలో ఎవరూ నన్ను పట్టుకోలేరు మరియు నేను ఎవరినైనా వెంబడిస్తే, వారు నా నుండి తప్పించుకోలేరు.' అన్నాను. "వారిలో ఒకరు, 'నిజంగా, నేను కూడా అలాగే భావిస్తున్నాను' అని చెప్పి భయంతో వెనక్కి తగ్గారు." ఇది సహీహ్ అల్-బుఖారీ నుండి వచ్చిన కథనం.

**(సహీ-బుఖారీ, కితాబ్-ఉల్-మఘాజీ, హదీసులు 4194) (సుబుల్ అల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజీ. 96)**

హజ్రత్ సలామ రజి ఇంకా ఇలా వివరిస్తున్నారు, "ప్రవక్త స్వయంగా బయలుదేరే ముందు పంపిన గుర్రపు సైనికులు చెట్ల మధ్య నుండి బయటకు వస్తున్నట్లు కనిపించే వరకు నేను అక్కడే ఉన్నాను. వారికి నాయకత్వం వహించింది ముహ్రిజ్ బిన్ నజ్లా, తరువాత అఖ్రామ్ అసది, తరువాత అబూ ఖతాదా అన్సారీ మరియు చివరికి మిక్దాద్ బిన్ అస్వాద్. వారు తరువాత వచ్చారు.

"నేను అఖ్రామ్ గుర్రంపై పగ్గాలు పట్టుకుని, 'ఓ అఖ్రామ్, వారు నిన్ను చంపకుండా ఉండేందుకు వారి పట్ల జాగ్రత్త వహించండి, (అతను బయటకు వెళ్లకూడదు కానీ దైవ ప్రవక్త మరియు అతని సహచరులు వచ్చే వరకు వేచి ఉండాలి)' అని అన్నాడు. అతను ఇలా జవాబిచ్చాడు, 'ఓ సలామా, మీరు అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వసిస్తే, మరియు స్వర్గం సత్యమని మరియు నరకం సత్యమని మీకు తెలిస్తే, నా మధ్యకు మరియు వీరమరణం మధ్యకు రాకండి.' అని అన్నాడు. అతను చాలా ధైర్యంగా మాట్లాడాడు. దీనితో అతను అతన్ని విడిచిపెట్టాడు. మరల ఇలా తెలిపారు. "అఖ్రామ్ మరియు 'అబ్దుర్ రెహమాన్ బిన్' ఉయైనాలు ముఖాముఖిగా వచ్చారు. అతను 'అబ్దుర్ రెహమాన్‌ను మరియు అతని గుర్రాన్ని గాయపరిచాడు కానీ చివరికి అబ్దుర్ రెహమాన్ అతనిని ఈటెతో కొట్టాడు. 'అబ్దుర్ రెహమాన్ తర్వాత అఖ్రామ్ గుర్రాన్ని తీసుకొని పారిపోయాడు. మరొక కథనం ప్రకారం, హజ్రత్ అఖ్రామ్ తన కొడుకుతో పాటు ఒకే ఒంటెపై ఉన్న అవుబర్ చేత బలిదానం చేయబడ్డాడు. హజ్రత్ ఒకషహ్ రజి తన ఈటెతో ఒకే దాడితో వారిద్దరినీ చంపాడు.

"ఇంకా మరొక కథనంలో ఇలా గలదు. ఈ బలిదానం సంఘటన గురించి ఒక కల గురించి కూడా ప్రస్తావించబడింది. శత్రువుతో పోరాడటానికి ఒక రోజు ముందు, అఖ్రామ్ ఒక కలను చూశాడు, అందులో అతనికి స్వర్గం తెరుచుకుంది, మరియు అతను ఏడవ స్వర్గానికి చేరుకునే వరకు ఆకాశం గుండా ఎక్కాడు మరియు తరువాత దేవునితో సంబంధం యొక్క అత్యున్నత దశకు చేరుకున్నాడు. ఆయనకు, 'ఇది మీ గమ్యస్థానం' అని చెప్పబడింది. ఆయన ఈ కలను హజ్రత్ అబూ బకర్ రజితో పంచుకున్నప్పుడు, ఆయన, 'మీ బలిదానం ఆశీర్వదించబడుగాకా! అని అన్నారు. ఒక రోజు తర్వాత వీరమరణం పొందారు.

(7వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz